# గురు ప్రబోధము

(నవ్యయుగ జీవన విధానము)



Master, Dr. మారెళ్ళ శ్రీరామకృష్ణ
M.Sc., Ph.D.

భూమిపై స్వర్గావతరణ !
వేద సంస్కృతి పునర్జాగరణ !
శాంతి, సుఖము, సంపత్తి అందరికీ !

# అమరత్వము ప్రతీ ప్రాణి జన్మహక్కు !

సప్తఋషి వేద విశ్వవిద్యాలయము
ద్వారా నిర్వహించబడే
Masters Degree In
Solar consciousness (M.S.C.,)

*Course Material* - 1

పాఠకులకు నమస్కారములు!

గురు పరంపర ఏర్పరచిన ఆధ్యాత్మిక జీవిత విధానాన్ని వైజ్ఞానిక పంథాలో తిరిగి సమాజానికి అందించటానికిగాను మాష్టారు డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు గత 20 సంవత్సరాలుగా ఆంధ్రాలో కృషి చేస్తూ రాష్ట్రంలో అనేక చోట్ల సాధనాశిబిరాలు నిర్వహించి, వివిధ చోట్ల ఆశ్రమాలు నెలకొల్పి మొత్తము కార్యక్రమాలను సెంట్రలైజ్ చేసి సమీక్షించే ఉద్దేశ్యంతో విబ్జ్యార్ వేదిక్ ట్రస్ట్ ఇంటర్నేషనల్ (సప్తరశ్మి అంతర్జాతీయ వేదపీఠము) ను 27 మంది ట్రస్టీలతో ఏర్పాటుచేసి వారు ఛైర్మన్‌గా ఉండటానికి అంగీకరించారు.

ఈనాడున్న ఆధునిక బోధనా విధానంలోనే ఆధ్యాత్మిక విద్యను కూడా బోధించటానికి అనువుగా ట్రస్ట్ ద్వారా సప్తఋషి వేద విశ్వవిద్యాలయమును ఏర్పాటు చేసి ఇప్పటికే విశ్వవిద్యాలయం ద్వారా Solar Consciousness (సూర్య చేతనత్వము)లో డిగ్రీ కోర్సు మరియు సర్టిఫికెట్ కోర్సులలో పరీక్షలు నిర్వహించి పట్టా / సర్టిఫికెట్ల ప్రదానం కూడా చేశారు.

ప్రస్తుతము గురు పరంపర జీవిత విధానముల అధ్యయనము ద్వారా గురు చేతనత్వములో మాస్టర్స్ డిగ్రీని (Master's degree in Masters Consciousness / Solar Consciousness) ఓపెన్ యూనివర్సిటీ ద్వారా కనీసము 2000 మందికి ప్రదానము చేయుటకు నిర్ణయించి గత 21.10.99 నుండి క్లాసులు నిర్వహిస్తున్నారు.

మాష్టారు సూర్యోదయ, సూర్యాస్తమయ ధ్యానం అనంతరం జరిగే క్లాసుల్లో తెలియజేసే విషయాల్ని కోర్స్ మెటీరియల్ రూపంలో 2000 మందికి అందించటానికి ప్రయత్నం చేస్తున్నాం. ఈ ప్రయత్నము బహు వ్యయ ప్రయాసలతో

సప్తరశ్మి అంతర్జాతీయ వేదపీఠము సభ్యులకు గమనిక!

ప్రతి అమావాస్య / పౌర్ణమలకు సభ్యులు పంపించవలసిన అంశదానముల బకాయిలను కారణము తెలుపుతూ వెంటనే పంపించవలెను.

కన్వీనర్

# SAPTARISHI VEDA VISWAVIDYALAYAM
# Open University
GUNTUR

## Notification for M.S.C. Course
(Post Graduation Course in Solar Consciousness)

Last Date for receiving Applications : 15.11.99

50, వేణుగోపాలనగర్,
28-10-99.

**"సప్తర్షి వేద విశ్వవిద్యాలయం"** గుంటూరు నుండి Master's degree in Solar Consciousness (M.S.C.) పరీక్ష డిసెంబర్ 1999 సంవత్సరము చివరివారములో నిర్వహించబడనున్నది. ఆ పరీక్షకు హాజరుకాగోరు విద్యార్థులు ఈ క్రింది విషయాలను మరియు తత్సంబంధమైన నియమాలను గమనించవలెను.

1. ఈ పరీక్షలకు ముఖ్యముగా మనకివ్వబడిన ఆరు జతల గురువులు (అనగా)

**1. సి.వి.వి., మేడమ్ బ్లావెట్స్కీ**
**2. లాహిరీ మహాశయ- యోగానంద**
**3. శ్రీ అరవిందో- శ్రీమాతా**
**4. పండిత శ్రీరామశర్మ ఆచార్య - మాతా భగవతీదేవి**
**5. శ్రీరామకృష్ణ పరమహంస- శారదామాత**
**6. శిర్డీసాయి- సత్యసాయి**

యొక్క జీవితచరిత్రలపై మీకు నచ్చిన ఏ ఒక్క గురువు యొక్క జీవితచరిత్ర / ఆ పరంపర మీద అయినా పూర్తి నిష్ఠాతులై దానిపై మీకు కల్గిన అవగాహన మేరకు వంద పేజీలకు తక్కువ కాకుండా ప్రాజెక్ట్ వర్క్ వ్రాయాలి.

ఇది జనవరి నెలలో వ్రాసి ఫిబ్రవరి 18వ తేదీ లోపల సప్తర్షి వేద విశ్వవిద్యాలయం, గుంటూరులో సమర్పించాలి. ముందు వ్రాతపరీక్షకు తయారుకండి.

2. నవంబర్, డిశంబర్ నెలల్లో మీకు వీలైన మేరకు 7 రోజులు + 7 రోజుల చొప్పున సప్తర్షి వేద విశ్వవిద్యాలయం, గుంటూరుకు వచ్చి ఉదయం, సాయంత్రం క్లాసెస్ తీసుకోవాలి. వీలైన పక్షంలో ఒకేసారి 14 రోజులు వచ్చి అయినా క్లాసులు తీసుకోవచ్చు.

3. (M.S.C.) డిగ్రీ ఎగ్జామ్స్‌కు సంబంధించిన స్టడీ మెటీరియల్ పంపు నిమిత్తము ఫస్ట్ ఇన్‌స్టాల్‌మెంట్‌గా రు. 500/- ప్రతీ ఒక్కరు సప్తఋషి వేద విశ్వవిద్యాలయము వారికి పంపాలి. స్టడీ మెటీరియల్ ప్రతీవారం పంపబడుతుంది. రు. 500/- మెటీరియల్ పూర్తి అయిన వెంటనే తర్వాత మెటీరియల్‌కి 2వ ఇన్‌స్టాల్‌మెంట్‌కి నోటిఫికేషన్ పంపబడును. అలా సుమారు 4 ఇన్‌స్టాల్‌మెంట్స్‌కి పంపబడుతుంది. మొదటి ఇన్‌స్టాల్‌మెంట్ ఎమౌంట్ నవంబరు 15 లోపల పంపాలి.

4. ఈ పరీక్షలకు హాజరుకాగోరు విద్యార్థులు మీ ఊళ్ళో గల అఫ్లియేటెడ్ కాలేజీలో సంబంధిత ప్రెసిడెంట్‌గారి వద్ద మీ పేర్లు నమోదు చేసుకోవాలి. (అనుగ్రహ పీఠాలలో లేదా ఆశ్రమాలలో పర్మిషను ఇచ్చిన చోట మాత్రమే) ఆ అఫ్లియేటెడ్ కాలేజి ప్రెసిడెంటుగారు వారివద్ద నమోదైన పేర్లను నవంబర్ 15వ తేదీ లోపల సప్తర్షి వేద విశ్వవిద్యాలయం, గుంటూరు వారికి పంపాలి.

5. అఫ్లియేటెడ్ కాలేజెస్ లేని ఊళ్ళవారు తమ పేర్లను మరియు స్టడీ మెటీరియల్ నిమిత్తము VIBGYOR VEDIC TRUST INTERNATIONAL, GUNTUR పేరుతో తీసుకున్న రు. 500/- ల డి.డి.ని డైరెక్ట్‌గా గుంటూరుకు పంపాలి.

వీరు కూడా నవంబరు 15వ తేదీ లోపలే తమ పేర్లను నమోదు చేసుకోవాలి.

పరీక్షకు హాజరు కాగోరు విద్యార్థులు ఈ క్రింది అప్లికేషన్ ఫారం పూర్తి చేసి పంపాలి.

1. విద్యార్థి పేరు:
2. పూర్తి చిరునామా:

3. సాధారణ విద్యార్హతలు:

4. పుట్టిన తేదీ:

5. మీరు ఎన్నుకున్న గురువు యొక్క జీవిత చరిత్ర:

6. మీరు సప్తర్షి వేద విశ్వ విద్యాలయం గుంటూరుకు వచ్చి క్లాసులు తీసుకోదల్చిన తేదీలు:

అప్లికేషన్ ఫారమ్ + రు. 500/- డి.డి. పంపవలసిన అడ్రస్:

VIBGYOR VEDIC TRUST INTERNATIONAL,

VENUGOPAL NAGAR, GUNTUR - 4.

లోపల కవరింగ్ లెటర్‌లో M.A. Course కు Study material నిమిత్తమై పంపుచున్న First Installment అని స్పష్టంగా వ్రాయాలి.

Registrar

**పి.యస్.:** ఏ విధమైన ప్రైమరీ క్వాలిఫికేషన్స్ మరియు సప్తర్షి వేద విశ్వవిద్యాలయం వారు నిర్వహిస్తున్న సర్టిఫికెట్ కోర్సు మరియు డిప్లొమాతో గాని నిమిత్తం లేకుండా పూర్తి శ్రద్ధాసక్తులతో కష్టపడి పనిచేయదల్చిన వారికి **ఓపెన్ యూనివర్సిటీ** తరపు నుండి ఈ మాస్టర్స్ డిగ్రీ పరీక్ష నిర్వహించబడుతున్నది.

**ఇది ఋషులచే ఇవ్వబడిన అపూర్వమైన అవకాశంగా** భావించి వీలైనంత ఎక్కువ మందికి విషయం తెలియపరచి అందరూ ఈ సదవకాశమును సద్వినియోగ పరచుకోవాలని ఆశిస్తున్నాము.

ఋషి దర్శనము, స్వర్ణయుగము, యుగసంధి ప్రబోధం మాసపత్రికల చందాదారులకు వారి చందాలో భాగంగా ఈ కోర్సు మెటీరియల్ పంపించబడుతుంది. వారి చందా సొమ్ము నుండి రు. 7.00 లు చొప్పున మినహాయించబడుతుంది.

విశ్వకర్మ హోమ్ లైబ్రరీ సభ్యులకు నమస్కారము,

అనేక సాంకేతిక కారణాల వలన గత 6 నెలలుగా చందాదారులకు పుస్తకాలు పంపించలేకపోయినందుకు విచారిస్తున్నాను. గత నెలలో సభ్యులకు పంపించిన

1. జగజ్జనని శ్రీ మహాయోగేశ్వరీ దేవి ధ్యానవిధానము,
2. శ్రీ మహాకాల చక్రవర్తి పట్టాభిషేకము

పుస్తకాలు అందినట్లుగా భావిస్తున్నాను. ఈ కోర్సు మెటీరియల్ ఇక నుండి మీ చందా సొమ్ములో భాగంగా పంపించబడుతుంది. మీ చందా సొమ్ము బేలన్స్ వివరాలు పోస్ట్ ద్వారా పంపిస్తున్నాము. చందా పూర్తయిన వారు రెన్యువల్ చేయించవలసినదిగా కోరుచున్నాను.

మీ చందాలను ఇక నుండి ఈ దిగువ అడ్రసుకు ఎం.ఓ. రూపంలోగాని, లేదా డి.డి. అయినట్లయితే VIBGYOR VEDIC TRUST INTERNATIONAL, Guntur పేరుతో తీసుకుని విశ్వకర్త హోమ్ లైబ్రరీ సభ్యత్వము కొరకు అని స్పష్టంగా వ్రాసి ఈ దిగువ అడ్రసుకు పంపించవలసినదిగా కోరుచున్నాను.

సీతారాముడు.

అడ్రసు :

Sri M.S.K. Narayana Rao, Convenor,
VIBGYOR VEDIC TRUST INTERNATIONAL,
50, Sukrutha Nilayam,
Venugopal Nagar, GUNTUR - 522 004.
Ph. 235777 (O), 236599 (R)

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| 1. | నవ్యయుగావిష్కరణ - మన కర్తవ్యము | 8 |
| 2. | మాస్టర్ సి.వి.వి. | 13 |
| 3. | పదార్థము మీద భాష యొక్క ప్రభావము | 16 |
| 4. | రోగ నివారణ - ఋణానుబంధాలు | 19 |
| 5. | అగ్నివిద్య - గురువుల యొక్క శరీరాలు | 22 |
| 6. | పరశువేది - కల్పవృక్షము - కామధేనువు | 27 |
| 7. | గురువులు ఉపయోగించిన అగ్నివిద్య | 30 |
| 8. | ప్రతి పూర్ణిమ గురుపూర్ణిమే | 34 |
| 9. | పదము పదార్థముగా మారుట | 37 |
| 10. | గురువులతో ఋణానుబంధము | 42 |
| 11. | నిత్యజీవితపు నియమావళి | 45 |
| 12. | సంకల్పము - ప్రేమ (ప్రజ్ఞ) - సేవ | 50 |
| 13. | సమాజానికి అందించవలసిన బాధ్యత | 53 |
| 14. | పరిపూర్ణ జీవితవిధానము | 57 |
| 15. | గురువుల చేతనత్వములో మాస్టర్స్ డిగ్రీ | 61 |

# నవ్య యుగావిష్కరణ - మన కర్తవ్యము

## (గురుసత్తా అనుగ్రహము)

శ్రీ సి.హెచ్.బి.ఆర్.కె. ఆచార్యులు, కొత్తలంక

నవ్యయుగము అనగానేమి? అను ప్రశ్నకు సమాధానమును ఆవిష్కరించుకొనుట అవసరము. సృష్టి సహజముగా పరిణామశీలము గలది. ఆ పరిణామము సహజంగా ఎల్లప్పుడు పరిపూర్ణత వైపునకు పయనిస్తూ ఉంటుంది. కనుక పరిపూర్ణతా దిశలో మానవజాతి గమనాన్ని నిర్దేశించే ప్రయత్నం చేయువారు మిగిలిన మానవులకంటే గొప్పవారు కనుక వారిని "గురువు"లుగా పిలుచుట జరుగుతోంది. అట్టి గురువుల జీవిత విధానమే ఇతర మానవులెల్లరికి ఆచరణీయము. అట్టి ఆచరణను మానవజాతి స్వాయత్తీకరణ (తన స్వంతము) చేసికొనే కాలమును "నవ్యయుగము" అని పిలువవచ్చును. ఈ నవ్యయుగము కాలమునందు అంతర్నిహితమై ఉండనే ఉన్నది. దానిని ఆవిష్కరించుటయే మన కర్తవ్యము. అట్టి ఆవిష్కరణకు సహకరించిన మానవజాతి సృష్టి ప్రణాళికకు సహకరించిన సత్ఫలితము పొందగలదు. ప్రస్తుతము అట్టి నవ్యయుగావిష్కరణకై కృషిచేసి తమ జీవితాలను అర్పించిన గురువుల జీవితాల నుండి మనము గ్రహింపదగిన ఆచరణీయములైన ఆదర్శములు కొన్ని ఇచ్చట పరిచయము చేయబడుచున్నవి. వారి ఆదర్శములకు ఆధారములుగా ప్రవర్తించుచున్న కిరణములు - సూత్రములు ఇవి.

అవి 1. సంకల్పము

2. ప్రేమ - జ్ఞానము

3. ప్రజ్ఞ ఈ సూత్రములు 1. అరవిందులు 2. మాస్టర్ సి.వి.వి. 3. అక్కల్‌కోట మహరాజ్‌వారు, 4. షిర్డీసాయిబాబా వారు.

**1. శ్రీ అరవిందులు:**

సంకల్పము - శ్రీ అరవిందులు భారత యోగాకాశములో ఆధునిక కాలములో దర్శనమిచ్చిన ఉజ్జ్వల తారకలలోనొకరు. వీరు తన తండ్రి కోరికననుసరించి తన ఏడవ సంవత్సరమునుండి ఇంగ్లండులోనే ఉండి ఆంగ్లేయ భాషా, భావ, ఆచారములలో మునిగి తేలి, నానినప్పటికిని, జన్మాంతర సంస్కార

శేషముచే ఐ.సి.యస్. పరీక్షలో భారతీయ నాగరికతా సాంప్రదాయములను అధ్యయనము చేయు సందర్భములో గీత - ఉపనిషత్తులలోని విజ్ఞాన విస్ఫులింగముల మెరుపునుగాంచి, జ్ఞానలవదగ్ధ పాశ్చాత్య నాగరికతా ప్రభావుడై, భారతదేశ దాశ్య శృంఖలాలను త్రెంపదలచి, వారికి ఐ.సి.యస్. అను బానిసగా బ్రతుకుటకు ఇష్టపడక ఐ.సి.యస్. పరీక్షలో ఉన్నతశ్రేణిలో ఉత్తీర్ణుడై కూడ, గుఱ్ఱపుస్వారిలో విఫలతను వరించి దేశసేవలోకి దిగిన అరవిందుల మనసులోని సంకల్పదారుఢ్యములో మధ్యందిన మార్తాండుని కిరణ తీవ్రత గోచరిస్తుంది. అట్లు దేశసేవలోకి దూకిన అరవిందుడు ఆలీపూర్ బాంబుకేసులో అరెస్టు అయి జైలులో ఉండగా అంతటను భగవద్దర్శనమును పొంది, మానవజాతి ఎదుట సృష్ట్యారంభమునుండి సమస్యగా నిలిచియున్న మృత్యుంజయత్వమును ఎట్లు సాధింపవలెనోయని యోచించి, ఆ "మృత్యుంజయత్వము" అను అందరాని పండును అందుకొనుటకై అరవిందులు చేసిన కృషి - అత్యంత అసాధ్యమును, అనితరసాధ్యమును అయిఉన్నది. ఆ మార్గమునప్పటి వరకునెవ్వరును ఊహింపను కూడ ఊహింపలేదు. అట్టి నూతనమార్గమునావిష్కరింపబూనిన అరవిందుని "సంకల్పబలము" అత్యంత అపురూపమైనది.

అట్లే అరవిందుని ఆదర్శముగా గ్రహించినవారెల్లరును, మానవజాతి శ్రేయస్సునుకాంక్షించిన వారలెవ్వరును కూడ, నూతన మార్గములనావిష్కరించుట యందు తమ దృష్టిని నిలుపుట కర్తవ్యము, శ్రేయస్కరము కూడ.

ప్రేమ - జ్ఞానము - అరవిందుల యొక్క హృదయము అనంత అగాధ ప్రేమసాగరము. కనుకనే శ్రీవారు తనకు అందివచ్చిన ఐ.సి.యస్. అవకాశమును త్యాగము చేసి భారతజాతి యందుగల ప్రేమతో, భారత స్వాతంత్ర్య సమర సంగ్రామములో పాల్గొని, జైలుపాలయ్యెను. స్వప్రయోజనముకంటే దేశప్రయోజనమెక్కువ ముఖ్యమను జ్ఞానము కలిగియుండుట చేతనే వీరు దేశసేవనుచేయగల్గిరి. కాబట్టి ప్రేమ, జ్ఞానము వరస్పరము ఆధారపడియుండునని నిరూపించిరి.

ప్రజ్ఞ - ప్రజ్ఞయనగా క్రియాశీలమైన జ్ఞానము. అంటే ఉపయోగించుకునే స్థితిలో ఉన్న జ్ఞానము. అదే మనకు సేవగా అనుభవంలోకి వస్తుంది. అరవిందుని సేవ అంతా అతి మానసావిష్కరణ ద్వారా మానవజాతికి అమృతత్వగమ్యమును నిర్దేశించుటలోనే కానవస్తుంది.

## 2. మాస్టర్ సి.వి.వి.

మాస్టర్ సి.వి.వి. గారు మానవజాతికి భృక్తరహిత తారకమను ఒక అపురూపమైన యోగమార్గమును అందించి అరవిందుడు ఆరంభించిన అమృతత్వ సాధనాపథములో మానవజాతి మరికొన్ని అడుగులు నడువగల్గునట్లు సహకరించిరి. వీరి జీవితములో పై 1. సంకల్పము, 2. ప్రేమ, జ్ఞానము, 3. ప్రజ్ఞలు ఎట్లు ప్రవర్తించినవో పరిశీలింతుము.

### 1. సంకల్పము:

ఈ సంకల్పముదయించుటకు కారణము - వీరికి తమ హృదయములోగల అపారమైన ప్రేమయే. వీరికి సహజముగా ఎవరైనా బాధల్లో ఉంటే సహింపలేక వారి బాధలను తొలగించుటయే వారి లక్ష్యంగా ఉంటుండేవారు. పరోపకారము, పరుల సంతోషాలను బట్టి తాను ఆనందముననుభవించుట అను మంచి లక్షణాలు వారిలో మొదటినుండి ఉండెడివి. వీరికి కూడ మానవజాతిని పట్టి పీడిస్తున్న “మృత్యుభీతి”ని తొలగించుటెట్లు అను ప్రశ్నకు అత్యంత తీవ్రముగా విచారణ సలిపి, అత్యంత తీవ్ర యోగసాధనలు సలిపి - దానికి నివారణగా అందిచ్చిన యోగము, సి.వి.వి.గారి సంకల్ప ఫలితమే.

ఇట్లు దిగివచ్చిన యోగమునకు ఆధారము మానవజాతిపై గల అపారప్రేమయే. ఆ ప్రేమ ఎట్లు పనిచేసినది పరిశీలింతము.

### ప్రేమ

సి.వి.వి. గారు తమకందివచ్చిన “భృక్తరహిత తారకరాజయోగము”ను మానవులెల్లరకు అందియ్యాలని సిద్ధపడి ఎల్లరను తన వద్దకు వ్యాధి నివారణ నెపమున లాగుకొని, వారల వ్యాధులను నివారణ చేయుట మాత్రమేగాక, వారి స్థూల, సూక్ష్మ, కారణ శరీరములలోని దోషములను తొలగించుట, ఎగుడు దిగుడులను సరిజేయుట చేసి, వారలనెల్లరను “తనకు నమస్కరించిన వానిని తనంతటి వానినిగా చేయుదును” అని ప్రతిజ్ఞ చేసి తనకు గల విశ్వప్రేమను వెల్లడించిరి. సి.వి.వి. వారి ద్వారాను, వారి మీడియమ్స్ (శిష్యులు) అయిన శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు, ఎమ్.ఎన్. గారు, పి.ఎన్. గారు మొదలగువారి ద్వారాను, రోగనివారణ పొంది, ఈ అపురూపమైన యోగమునెడల నాకర్షితులై,

ఈ యోగమునకు జీవితముల సంకితము చేసి, వెలుగురవ్వలుగా మారిన వ్యక్తులనేకులు గలరు. వీరలందరి హృదయాలలో పనిచేయుచున్న మూలసూత్రము లేదా కిరణము ప్రేమయే.

### సంకల్పము

సి.వి.వి. గారు భూమిపైకి అమృతత్వమును దించుటకు సంకల్పించిరి. మాస్టరుగారి సంకల్పాన్ననుసరించి వారికి పుత్రులుగానవతరించిన చందు చనిపోగా, అతనిని బ్రతికింపుమని మదర్ వెంకమ్మగారు ప్రార్థింపగా సి.వి.వి.గారు బ్రతికించిరి. ఇట్లు 3 సార్లు అయిన తర్వాత ఆ శిశువు తనకీ శరీరముతో పని తీరినదని చెప్పినను మదర్ వినకపోతే సి.వి.వి. గారు మదర్‌నే చందు - ఆత్మ కూడా పై లోకాలకు పంపుతారు. 7వ భూమిక అవతల ఒక పురుషుని ఈ మదర్‌గారు "నమృద్ధ ప్రాణశక్తి నాకు కావలెను" అని కోరగా, "అంగీకరింపబడినది" అని అనుమతి లభింపగా, అప్పుడు ఆ ప్రాణశక్తి భూమిపైకి దిగి వచ్చుటకు మార్గము ఏర్పడుతుంది. ఆ మార్గమేర్పడుటకు కారణము మాస్టరు సి.వి.వి. గారి సంకల్పశక్తియే.

### ప్రజ్ఞ - (సేవ)

శ్రీ సి.వి.వి. గారి యోగము ద్వారా, శారీరక, మానసిక వ్యాధుల నివారణము - సి.వి.వి. గారి యోగమార్గమందలి సేవా విభాగము. ఈ సేవా విభాగములోనికే, శిష్యుల కష్టనివారణ సన్నివేశములు, ఆర్తత్రాణ పరాయణత్వము వెల్లడించు సందర్భములు - మనకు అందరు గురువుల జీవిత సన్నివేశములలో కనపడును.

### గురువుల ఆర్త త్రాణ పరాయణత్వము

దీనికి కూడ పైన తెలుపబడిన 1. సంకల్పము, 2. ప్రేమ, 3. సేవ అను కిరణములు (సూత్రములే) ఆధారముగా పనిచేయును. ఆర్త త్రాణ పరాయణత్వము - లలితా సహస్రనామములందలి "అవ్యాజ కరుణామూర్తిః", "అజ్ఞాన ధ్వాంత దీపికా" అను అమ్మవారి రెండు లక్షణాలను రెండు పార్శ్వములుగా గ్రహించి దిగివచ్చిన గురువుల జీవితాలలో ఎట్లు ప్రస్ఫుటమౌతున్నదో గమనింతము.

### 1. షిర్డీసాయి -

వీరి జీవితమునందలి అన్ని సన్నివేశములునూ కూడ అవ్యాజ కరుణామూర్తిమత్వమును ఋజువు చేయునవే. నిప్పులలో పడిన పసిబిడ్డను కాపాడినవైనము, గత జన్మలలోని గురుభాయీలు ఈ జన్మలో మేకలుగా అయిపోగా వాటిని 32 రూపాయిలకు కొని రక్షించిన సంగతి, టైఫాయిడు జ్వరము ముదిరి ప్రాణాపాయస్థితికి రాగా తానే విభూదినిచ్చి పంపిన వివరము, ప్లేగు వ్యాధిని నివారించిన వివరములు ఇట్లు చెప్పలేనన్ని సన్నివేశములు శ్రీ సాయినాధుని జీవితములో చూడగలము.

**2. శ్రీ సొరకాయలస్వామి**

వీరిదైతే "సర్వజీవ కారుణ్యము". వీరు అన్ని జీవులను కూడ తరతమ భేదాలు లేకుండా అంతులేని ప్రేమ, కరుణలను చూపెడివారు.

**3. అక్కల్‌కోట మహారాజ్‌వారు**

సముద్రములో మునిగిపోతున్న ఒక భక్తుని, తాను రాజభవనంలో ఉండి, చేతులతో తీసునట్లు తీయగా వీరి చేతికి సముద్రపు నీరు అంటి కారుటయు, అచ్చట ఆ భక్తుడు రక్షింపబడి ఒడ్డుకు చేరుటయు ప్రసిద్ధము.

ఈ ప్రకారము ఎల్లరు గురువుల జీవితాలలోని సన్నివేశాలలో 1. సంకల్పము, 2. ప్రేమ. 3. ప్రజ్ఞ - సేవల సమాహార స్వరూపమైన ఆర్త త్రాణ పరాయణత్వము ప్రముఖ లక్షణాలుగా కనపడుతుంది. తత్ఫలితముగా వారిచే ప్రభావితులైన జీవులెల్లరు వారి సాన్నిధ్య స్పర్శచే అంతఃకరణ వికాస విపాకాలు కొనసాగి దైవత్వసిద్ధిని పొందుట సృష్టి ప్రణాళికలోని, దివ్య ప్రణాళికలోని భాగము. ఆ మార్గములో మనలను ప్రకృతి ఎల్లపుడును నడుపు ప్రయత్నమే చేస్తూ వస్తోంది. ఎటొచ్చీ మనమే సహకరించటానికి సిద్ధపడాలి.

**తక్షణం సిద్ధపడి - పరమ గురువుల జీవితాలలోని సూత్రాల నభ్యసింతుము గాక!**

ఓం

ఋణానుబంధాలను గురువులు ఉపయోగించుకునే విధానము

# మాస్టర్ సి.వి.వి.

శ్రీ జి. యస్. ప్రసాదరావు, గుంటూరు

మాష్టరు సి.వి.వి. గారు తమిళనాడు రాష్ట్రమునందలి తంజావూరు జిల్లాలో కుంభకోణమునందు జన్మించారు. ఈ పట్టణము దక్షిణ గంగ అను పేరు గాంచిన కావేరి నదీతీరమున వున్నది. కుప్పుస్వామి, కామమ్మ అనే బ్రాహ్మణ పుణ్య దంపతులకు జన్మించిన సి.వి.వి.గారి పూర్తి పేరు కంచుపాటి వెంకటరావు వెంకాస్వామిరావు.

మానవ చైతన్య ప్రచోదనం చేసేందుకు జన్మించిన వీరు 'సంకల్పము' అనే సూర్య ప్రజ్ఞకు చెందినవారు. 1910లో హేలిస్ కామెట్ ద్వారా నూతనంగా భూమికి పంపబడిన చైతన్యాన్ని అందుకుని భృక్త రహిత రాజయోగంగా మలచి జాతికి అందించిన మహాత్ములు. మానవజీవితంలో చక్రీయగమనానికి ఉన్న ప్రాముఖ్యతను, కర్మబంధము యొక్క శక్తిని పూర్తిగా అర్థం చేసుకుని, ఆ కర్మ బంధమునుండి మానవజీవితాన్ని విడుదల చేసే యోగాన్ని అందించిన ధీమంతులు వీరు. ఋణానుబంధాలను ఆచరణ పూర్వకంగా వీరి జీవితంలో ఎన్నో సంఘటనలలో మనం గమనించగలము.

కారణ జన్ములైన వీరు, తమ జన్మ కారణమును గుర్తించినను, ఈ సృష్టి ప్రధాన ఉద్దేశ్యము పరిణామ పూర్వకముగా సృష్టికి పూర్ణత్వం ఇచ్చుటకేగాని, అనంతమైన మార్పులకు కాదని వెల్లడించారు. ఈ సృష్టికి మూలమైన బ్రహ్మ రూపము శబ్దము గనుక, మార్పుల సవరణ కూడా శబ్దం ద్వారానే జరగాలని నిర్ణయించారు. ప్రతి రోజూ నిర్ణీత సమయములో సూక్ష్మ శరీరంతో ఆయా గ్రహాల కక్ష్యలలోనికి ప్రవేశించి, గత సృష్టి విధానాలను, అచ్చటి లోపాలను మాస్టారు గమనిస్తూ వుండేవారు. అటువంటి రోజులలో వారి భార్య రుక్మిణమ్మగారు మరణించారు. ఆయన జీవితంలో అసాధారణ మార్పులు వచ్చాయి. ఆస్తి అంతా హారతి కర్పూరంలాగా హరించుకు పోయింది. అప్పటి ఒక జ్యోతిశ్శాస్త్ర? మాస్టారు గారి ఇంటిలో వాస్తు లోపం వున్నదనియు దానిని సరి చేయని యెడల బాధలు

ఎక్కువగునని చెప్పిరి. అందులకు మాస్టారు గారు చిరునవ్వుతో ఆ విషయము తనకు కూడా తెలుసుననియు, కానీ మానవ జీవితంపై వాస్తు, గ్రహ దోషములను లేకుండా చేయదలచిన నేను, వానికి అనుకూలముగా ఎట్లుండగలనని మృదువుగా తిరస్కరించారు. ఆ విధంగా వారు కర్మఫలపు క్షయానికి ప్రయత్నించారు.

మద్రాసులో పోతరాజు నరశింహం గారు అనే గొప్ప ఫిలాసఫీ ప్రొఫెసరుగారు కొన్ని పరిస్థితులు వల్ల ఆస్తికత్వం పై విముఖత పొందారు. ఆయన మాస్టారుగారిని సందర్శించి నాకు 'త్రికాల జ్ఞానం' కావాలని కోరారు. దానిని వారు ప్రసాదించ గలిగియు వారితో "నాయనా విధి ప్రేరితమై ఈ సృష్టి కొన్ని కొన్ని నియమాల పరిధిలో సాగిపోతున్నది. మానవులంతా ఒక అజ్ఞాన శక్తి చేతిలో బొమ్మలుగా ఆడించ బడుతున్నారు. ఈ స్థితిలో నీకు త్రికాల జ్ఞానం ఎందుకు వుపయోగ పడుతుంది? ఒకవేళ నీకు దీనిని పొందినా మనస్తాపాన్ని కలిగిస్తుందేకాని ఎందుకూ వుపయోగపడదు. నీకు ప్రాణసమానమైన వ్యక్తి కొద్ది రోజులలో చనిపోతాడని దాని వలన తెలిస్తే అప్పుడు నీవు దానిని ఆపగలవా? కనుక నీవు కోరవలసింది త్రికాల జ్ఞానం కాదు, స్థిరత్వం. సాగిపోతున్న సృష్టిలో సాగిపోతూ, మారుతున్న కాలంలో మారని పూర్ణప్రజ్ఞతో, ఈ దేహమందే అమృతత్వం సాధించాలి" అన్నారు. దానితో పులకించిన పి.ఎన్. గారు తాను ఉద్యోగం వదిలివేసి వారి వద్దే ఉంటానని, అనుమతించమని కోరారు. "నా వద్ద నీవు వుండుటకాదు, నీవెక్కడున్నావో అక్కడే యోగము నాచరింపుము" అని ఋణానుబంధపు ప్రాముఖ్యతను తెలియ చెప్పిరి.

కుంభకోణములో ఒక పాప విలువైన నెక్లెస్ ధరించి బజారులో పోతుండగా అది జారిపడింది. ఒక విధవరాలగు స్త్రీకి అది దొరికినది. ఈ సన్నివేశమంతయు తన ఇంట్లో కూర్చుని ఎస్.వి. రామస్వామి అనే 'మీడియమ్' దివ్యదృష్టితో చూడటం జరిగింది. సొమ్ముపోయిన వారికి ఆ విషయం చెబుదామని రామస్వామి బయలుదేరగానే, మాష్టారుగారు అతనికి ఎదురువచ్చి అతనిని వారించారు. వారికి ఆ విషయం చెప్పవద్దని వారించారు. అలా చెప్పటం వలన ఘర్షణలు, కొట్లాటలు జరుగవచ్చునని, కనుక చెప్పవలదని నివారించారు. దీనిలో ఆ సంఘటన జరగటానికి ఉన్న ఋణానుబంధాన్ని అర్థం చేసుకోవటమే కాక, దివ్య శక్తులను వ్యక్తిగతంగా వాడరాదని అర్థం అవుతుంది.

మాస్టారు తరుచూ మద్రాసు వచ్చుచుండెడి వారు. ఎప్పుడు వచ్చినా నారాయణయ్యర్ గారింట్లోనే వుండేవారు. అక్కడున్నపుడు ఒకసారి గొప్ప పారిశ్రామికవేత్త అయిన శెట్టియార్ అనే ధనికుడు మాష్టరుగారు, కొన్ని రోజులు అతని ఇంట్లో వున్నారు. శెట్టియార్ తను ధనికుడగుట వలన తాను పిలవగానే మాస్టారుగారు వచ్చారని తన విలాసమయిన భవంతి మాస్టారుగారిని ఆకర్షించి వుంటుందని అభిప్రాయ పడ్డారు. ఇక ఎప్పుడు మాస్టారుగారు మద్రాసు వచ్చినా తనింట్లోనే వుంటారని గర్వపడ్డాడు. ఎగ్మూర్ స్టేషనులో వీడ్కోలు చెబుతున్నపుడు సెట్టియార్‌తో మాస్టారుగారు "మిస్టర్ సెట్టియార్ మని మేకప్ అండ్ గో, బట్ యు కెనాట్ పర్చేజ్ ది బ్రహ్మం" అన్నారు. ఆ మాటలు సెట్టియార్‌కు తప్ప ఎవరికి అర్థం కాలేదు. తరువాత కొన్ని రోజులకు శెట్టియార్ మిల్లులన్నీ అగ్ని ప్రమాదం జరిగి విపరీతమయిన నష్టం వచ్చింది. శెట్టియార్ క్షయవ్యాధి పీడితుడై అవసానదశకు వచ్చాడు. అట్టిదశలో మాస్టారుగారు అతనిని ఓదార్చి, తనకు అండగా నేనున్నాని సమాధాన పరిచారు. శెట్టియార్ ఋణానుబంధం ఎంతగొప్పదో?

1918 లో మాస్టారుగారు శుక్ర రీడింగు కోర్సు మొదలు పెట్టినపుడు కాలజ్ఞాన దృష్టితో తన అల్లుడైన రామచంద్రరావుకు రానున్న అవదను గ్రహించాడు. తన అల్లుని ప్రాణానికి వున్న ఆవద గురించి తెలిపి, అతనిని తనతో వచ్చి కుంభకోణంలో వుండమన్నారు. ఆయన దానిని నిర్లక్ష్య ధోరణిలో పట్టించుకోలేదు. మాస్టారుగారు కుంభకోణం వెళ్ళిపోయారు. శుక్ర రీడింగ్ కోర్సుని ప్రారంభించారు. మంత్రము వుచ్ఛరించారు అప్పుడు ఆకాశంలో పెద్ద నల్లని మేఘము మాస్టారుగారిపై ప్రసరించింది. దాని తాకిడికి ఆయన తల ముందుకు వాలిపోయింది. కొన్ని నిముషాల తరువాత ఆ మేఘం కావేరీనది బ్రిడ్జివయిపు వెళ్ళింది. అది తగిలి బ్రిడ్జి కూలిపోయింది. అపుడు శుక్రుడు మాస్టారు గారితో సహకరించెను. మరునాడు వుదయము ఎన్ని వైద్యాలు చేసినా వారి అల్లుడు మరణించాడు. ఒక్కో సమయంలో ఋణానుబంధం ఎంత బలంగా వుంటుందో దీనివలన అర్థం అవుతుంది. పై సంఘటనలను బట్టి జీవితంలో ఏది జరుగుతే, అదే మంచిదని అర్థం చేసుకోవచ్చు.

# పదార్థము మీద భాష యొక్క ప్రభావము

**21.10.99 సాయంత్రం.**

పరమేవ్యోమన్. పరమేవ్యోమన్ యొక్క లక్షణం నిశ్శబ్దం.

బేలన్స్‌డ్ స్థితిలో మీరు ఇక్కడ ఉండలేకపోతే ఇక్కడకు రాకండి. మీరు చేసే ప్రతీ ఆలోచనా ఇక్కడున్న గోవుల వల్ల 5000 రెట్లు పెరుగుతుంది.

ఇక్కడుండి మీరు ఉపయోగపడని వాళ్ళుగా తయారవుతే గెటవుట్! ఇక్కడ ఎవడూ లేకపోతే నా అంత సంతోషించే వాడు ఎవడూ ఉండడు. నా కోసం ఎవడూ రాకండి. గురువులు మిమ్మల్ని ఎక్కడికి తీసుకెళ్ళదల్చుకున్నారో అది మాత్రమే ఇక్కడ చెప్తాను.

52 కోట్ల మంత్ర జపశక్తితో కూడుకొని యున్న ఈ వాతావరణంలో ప్రొద్దుట, సాయంత్రం జరిగే ధ్యానానికి రెగ్యులర్‌గా అటెండ్ అవ్వండి.

ఆకాశము నుంచి వచ్చే శబ్దము నుంచి వచ్చే శక్తితో శరీరాలు ఏర్పడుతున్నాయి.

అంబా - ఆవు యొక్క శరీరము. భౌ భౌ - కుక్క యొక్క శరీరము.

మే మే - మేక యొక్క శరీరము. జంతువులు వాటి శబ్దముతో శరీరాలు నిర్మించుకుంటాయి.

అంబా అనేది జగజ్జనని శబ్దము. అంచేత ఆవుకు అంతటి ప్రాముఖ్యత.

పదార్థము మీద భాష యొక్క ప్రభావము.

<u>భాష జడపదార్థములో చైతన్యము కలుగజేయును.</u> (ఉదా:) చేతిని వెనక్కి వంచు, నువ్వు ఇలారా - మార్పు తీసుకు రాగలుగుతోంది.

భాష చైతన్యంలో సంకోచ, వ్యాకోచాలు కలిగిస్తోంది. (సంతోషం, కోపం...)

శబ్దము వాళ్ళ చేతనత్వములో కదలికను గాని,

లేకపోతే మార్పుని గాని కలిగిస్తోంది. ఈ మార్పులన్నీ పరమేవ్యోమన్ స్థాయిలో జరుగుతాయి. భాషను ఉపయోగించుకుని అనేక మార్పులు తీసుకురావచ్చు. ఈ 2 నెలల 9 రోజులలో మీరు అది అర్థం చేసుకోవాలి.

గురుచరిత్రలలోని సంఘటనల యొక్క భాషని మీరు అర్థం చేసుకోవాలి.

ప్రతీ సంఘటనకీ భాష ఉంటుంది. భా (వెలుగు) సూర్యోదయపు భాష.

ప్రజ్ఞ - సూర్యుడు - చేతనత్వము ఒకటే.

చేతనత్వములోని మార్పులు 3 స్థాయిల్లో జరుగుతాయి. ప్రజ్ఞ 3 స్థాయిల్లో ఉండకపోతే మన జీవితాలలో మార్పు రాదు.

పరమే వ్యోమన్, ఈ శూన్యము (మనకు కనిపించే ఆకాశము) గురించి మాట్లాడటం లేదు. చేతనత్వము ఎక్కడ మార్పు చెందుచున్నదో ఆ స్థితి.

21 సార్లు ఓంకారము తరవాత శూన్యము, మన కంటికి కనిపించే శూన్యము ఒకటి కాదు.

శబ్దము ప్రజ్ఞ మీద ప్రభావం చూపించి సంకోచ, వ్యాకోచాలు కలుగజేస్తుంది. సంకోచ, వ్యాకోచములు ఆకాశము యొక్క మౌళిక లక్షణము.

సంకోచ, వ్యాకోచముల యొక్క విభిన్న లయలే శబ్దములు. లయలు 3 ప్రజ్ఞల స్థాయిల్ని (జాగ్రదావస్థ మొ॥.) కలుగజేస్తాయి. ఈ మూడింటి వెనకాతల ఉండే బేక్‌గ్రౌండ్ చేతనత్వము అందరికీ ఒకటే.

పదార్థములన్నీ ప్రకృతిజన్యమైనవే. పదార్థము మీద నియంత్రణను సాధించే నియమావళి ప్రాకృతిక లక్షణాలు. ఈ ప్రాకృతిక లక్షణాలను ఇచ్చే శక్తి, కాన్స్టిట్యూయెన్ట్ ఆఫ్ యూనివర్స్ (విశ్వ రాజ్యాంగము) అనుకుంటే అది వేదము.

మానవశరీరము ఋగ్వేదము మొదటి మండలములోని 192 సూక్తముల నిర్మాణము. ప్రకృతిలోని ఏ భౌతిక కణమైనా ఋగ్వేదములో ఉచ్ఛరింపబడే మంత్రముల యొక్క పరిణామమే.

అ.......... ఇది జాగ్రదావస్థ. దీని యొక్క సంపూర్ణ అవగాహన మనకు మాండూక్యోపనిషత్‌లో లభిస్తుంది. జాగ్రదావస్థ మొత్తము 'అ' మీద ఆధారపడిన స్పందనలే.

స్వప్నావస్థలో కూడ భౌతికజగత్తులోని నియమావళే ఉంటుంది. స్వప్నావస్థకి, జాగ్రదావస్థకి తేడా మీరు జాగ్రదావస్థలోకి వస్తేనే తెలుస్తుంది. జాగ్రదావస్థలో అందరికీ అన్ని పదార్థాలు ఒకేలా కన్పిస్తాయి. కలల ప్రపంచంలో నీకు కన్పించేది ప్రక్కవాడికి కూడా తెలీదు.

52 సంవత్సరాల జీవితంలో జరిగిన సంఘటనలు, నిముషాలలో కలల ప్రపంచంలో పూర్తయిపోతాయి. నిముషాలలో వ్యక్తిగతంగా కలలో జరిగే సంఘటనలు భౌతికంగా జరగటానికి కొన్ని యుగాలు పట్టొచ్చు.

'ఉ' - అనే సూక్ష్మజగత్తు యొక్క తేడా ఎక్కడొస్తోంది? కాలప్రమాణంలో.

అ, ఉ - అవు. అవు పరిణామక్రమాన్ని కొన్ని వేల సంవత్సరాలు తగ్గిస్తుంది. అందుకు అవుకు అంత ప్రాముఖ్యత.

అ - అనంత విస్తరణ. మానవుడి కోరికకు అంతులేదు.

వేదములలో పరమ అనే శబ్దమునే యోగవిద్యలో మహా అనే శబ్దముగా పిలుస్తారు.

| | |
|---|---|
| 4,32,000 | కలియుగం |
| 8,64,000 | ద్వాపరయుగం |
| 12,96,000 | త్రేతాయుగం |
| 17,28,000 | కృతయుగం |
| 43,20,000 | మహాయుగం |

72 మహాయుగాలు బ్రహ్మ యొక్క ఒక కల్పము లేక మన్వంతరము

14 మన్వంతరాలు బ్రహ్మ యొక్క ఒక రోజు

ఇప్పుడు మనమున్నది 7 వ మన్వంతరము అయిన వైవస్వత మన్వంతరము మధ్యలో ఉన్నాం. 2000 జనవరి 1 నాటికి రాబోయే సావర్ణిక మన్వంతర వ్యక్తులు ఏర్పడతారు.

ఉ.... కాలాన్ని సంకోచింప చేస్తుంది. టైమ్ మెషీన్.

మ్...... ఇక్కడ టైమ్ ఉండదు, స్పేస్ ఉండదు.

రాబోయే రెండు నెలల్లో ద్వాదశరాశుల కిరణాలను ఉపయోగించుకునే మెడిటేషన్ హాల్స్ ఏర్పడతాయి.

అ... తో జరిగిన విస్తరణ అంతా ఉ... తో ఒక బిందువులోకి లెగుస్తుంది. అదే శివలింగము.

ॐ

## గురువుల జీవిత చరిత్రలు

# రోగ నివారణ - ఋణానుబంధాలు

**22.10.99 ఉదయం**

భారతీయ ఆధ్యాత్మికతలో సప్తఋషి వేద విశ్వవిద్యాలయము ఒక విశిష్టమైన పాత్రను నిర్వహించబోతోంది.

ఈనాటి వైజ్ఞానిక జ్ఞానం ఎందుకూ పనికిరాదు. దీనికి పెద్ద ప్రూఫ్ ఏమిటంటే దేశాధినేతలు యోగుల దగ్గరకి రావటం.

భౌతిక జగత్తులో ఆధునిక విజ్ఞానం ద్వారా జరగని వాటిని ఇంకొక పద్ధతి ద్వారా మార్పులు తెచ్చుకోవచ్చు. అదే యోగవిద్య.

గురు చరిత్రలు చదవటంలో ఉద్దేశ్యం ఏమిటంటే మీరు కూడా ఆ స్థితికి ఎదగాలి. వాళ్ళే కాదు నువు కూడా సర్వజ్ఞుడికి కాగలవు.

సిద్ధులు చూపించే గురువు దగ్గర ప్రమాదం ఏమిటంటే శిష్యుడు అక్కడ ఇరుక్కు పోతాడు. కాని సిద్ధులు చూపించకుండా ఏ గురువూ ఉండలేదు.

గురువుల యొక్క చరిత్రలలో మీరు మొట్టమొదట మీరు చేయవలసింది ఏమిటంటే వాళ్ళు చేసిన రోగనివారణ యొక్క ఉదంతాలు అన్నీ ఒకచోట చేర్చాలి. కుష్టురోగం మొదలైన అనేక అసాధ్యరోగాలను వాళ్ళు నయం చేసినప్పటికి కొన్ని చోట్ల వాళ్ళు కూడా కొన్ని రోగాలను నయం చేయలేదు. ఎందుకు కొన్ని చోట్ల రోగాలు నయం అవుతున్నాయి, ఎందుకు కొన్ని చోట్ల రోగాలు నయం కావటంలేదో మీరు గమనించాలి.

రోగనివారణలో మీ నమ్మకం ఎంత ఉన్నది అనేది ముఖ్యం. నమ్మకం లేకుండా ఒక అడుగు కూడా ముందుకు వేయలేం. మీరు చేసే ప్రతీ పని వెనకాతల ఫెయిత్ ఉంటుంది. నమ్మకం లేకుండా ఏ పనీ చేయలేం కనుక గురువు మీద కూడా నమ్మకం ఉండాలి.

అనుభవిస్తే నమ్మకం వస్తుంది. కాని ప్రతీది అనుభవించి నేర్చుకుంటానంటే కుదరదు. ఇతరుల యొక్క జ్ఞానాన్ని తన జ్ఞానంగా మార్చుకోవటమే విద్య.

ఋషులు చెప్పేదేమంటే మేము ఒక స్థితికి తీసుకొచ్చాం. మీరు ఇంకా ముందుకెళ్ళాలి. జ్ఞానానికి అంతు లేదు. అది ఒక గురువు దగ్గరకి ఆగదు. అంతు ఉంటే అనంతం అనే పదానికి అర్థం లేదు.

అనంతమైన శక్తి / విజ్ఞానం నీకు రావాలి అంటే ముందు నీ దగ్గర ఉన్న ప్రతీ శక్తిని పరిపూర్ణంగా వినియోగించుకోవలె.

డయాబెటిస్‌కి కారణం ఏమిటంటే దాహంగా ఉన్నవాళ్ళకి నీళ్ళు ఇవ్వకపోవటం. ఏ ఇంద్రియానికి సంబంధించిన అవసరం అయినా అది దాహమే. అంచేత డయాబెటిస్ నివారణ అవ్వాలి అంటే ఇతరులకి సహాయం చేయాలి.

గురుచరిత్రలన్నీ వెంకటేశ్వరస్వామి చరిత్రతో లింక్ అవుతాయి. శిలారూపంలోని సమర్థ గురువు వెంకటేశ్వరస్వామి. శ్రీశైలం అన్నా, తిరు(శ్రీ)పతి కొండలన్నా ఒకటే. 2000 తరవాత తిరుపతి కొండల నుండి శ్రీశైలం వరకూ వచ్చే దారిలో అనేక గురువుల అనేక సెంటర్స్ ఏర్పడతాయి.

మనుష్యుల మీద విశ్వాసం కోల్పోతున్నాం. వెయ్యి సార్లు మోసపో. కాని మనుష్యులను నమ్ము. కాని ఇబ్బందులు వస్తాయి కాబట్టి బేలన్స్ పాటించండి.

కర్మబంధాలు, కార్మిక్ లింక్స్. ఏ కర్మను వదిలించుకోవాలి? ఏ కర్మను వదిలించుకోకూడదు? గురుచరిత్రలనుండి ఈ ఋణానుబంధాలు అర్థం చేసుకోవాలి. గురు చరిత్రల నుండి మీరు అర్థం చేసుకోవలసిన రెండవ విషయం ఋణానుబంధాలు.

ఋణానుబంధం వల్లే గురువు దగ్గరకి వస్తాం. కాని ఋణానుబంధం తీరాక గురువుతో లింక్ పెంచుకోవలసింది మీరే. గురువుతో రోజూ సన్నిహిత సంబంధం ఏర్పరచేదే సమర్థ సద్గురు స్పర్శ.

కరెక్ట్‌గా సూర్యోదయం, సూర్యాస్తమయం సమయాలకి రెండు ఆహుతులు వేయటం, అరగంట ధ్యానం జరగాలి. విడిగా ఈ ధ్యానం చేయకండి. గ్రూప్ కావాలి. ధ్యానంలో కూర్చున్న వాళ్ళు మాత్రం అరగంట అయ్యేంత వరకూ మధ్యలో కళ్ళు తెరవకండి.

చాలామంది భక్తులు వాళ్ళకే ఊడిగం చేస్తున్న భగవంతుడ్ని గుర్తించలేరు. వాళ్ళు గుర్తింపచేస్తే మాత్రమే గుర్తించగలం. ఈ కాలంలో గురువులనే మీరు ఋణగ్రస్థులను చేయగలరు.

## ఆడియో కేసెట్స్

ఈ కోర్సు మెటీరియల్‌లోని 3వ ఆర్టికల్ నుండి చివరి వరకు మొత్తము మెటీరియల్ అంతా మాష్టారు చెప్పున్నప్పుడు హడావుడిగా వ్రాసుకున్న నోట్సుల నుండి వ్రాయబడినవి. సాధారణంగా ఈ వ్రాసుకున్న విషయాలు ఆయన చెప్పే విషయాలలో 20 శాతం మించి ఉండవు. అంతేకాకుండా ఒకొక్కసారి ఆయన చెప్పే విషయాన్ని విపరీతదిశలో అర్థం చేసుకునే ప్రమాదం ఎక్కువ సార్లే జరుగుతుంది. అంచేత ఈ విషయాలను సమగ్రంగా తెలుసుకోదలచిన వారికి ఈ క్రింది అడ్రసు నుండి ఆడియో కేసెట్స్ లభించును.

వివరాలకు:

Kum. K. Savitri,
Sri M.S.K. Narayana Rao, Convenor,
VIBGYOR VEDIC TRUST INTERNATIONAL,
50, Sukrutha Nilayam,
Venugopal Nagar, GUNTUR - 522 004.

ఋణానుబంధం ఎప్పుడు తీర్చాలో సర్వజ్ఞుడైన గురువుకు బాగా తెలుసు. అనుగ్రహం ఇచ్చే టైముకే ఇస్తాడు. గురువుల చరిత్రల నుండి ఈ ఋణానుబంధం గురించి మీరు సంపూర్ణమైన అవగాహన ఏర్పరచుకోవాలి.

ఋణానుబంధాలను షోడశ సంస్కారాల ద్వారా మార్చుకోవచ్చు. ఇక్కడున్న సంస్కారమంటపం ఉద్దేశ్యం అది.

రోగనివారణను నవగ్రహశాంతి ద్వారా, యజ్ఞవిద్య ద్వారా చేసుకోవచ్చు. ఇక్కడున్న నవకుండీయ యాజ్ఞవల్క్య యజ్ఞమండపం ఉద్దేశ్యం అది.

గురు చరిత్రలలోని మూడవ పాయింట్ ఏమిటంటే వాళ్ళు దేవతాశక్తులను ఎలా ఉపయోగించుకున్నారు! ఆ దేవత్వంలోకి వాళ్ళు మిమ్మల్ని ఎలా తీసుకువెళతారు అన్నది ఇక్కడున్న దేవాలయ ద్వారాలపై ఉన్న చిత్రాలు మీకు తెలియజేస్తాయి.

## అగ్నివిద్య -

# గురువుల యొక్క శరీరములు

**22.10.99 సాయంత్రం**

ఆధ్యాత్మిక జీవిత వ్యక్తిలో రావలసిన మార్పులు ప్రజ్ఞ యొక్క మార్పులు. ప్రజ్ఞ 7 రకాల ప్రజ్ఞలులుగా ఉంటుంది.

1 ఖనిజ జగత్తు ప్రజ్ఞ

2. వనస్పతి జగత్తు ప్రజ్ఞ

3. జంతు జగత్తు ప్రజ్ఞ

4. దేవతల ప్రజ్ఞ

మనిషి ప్రజ్ఞ కూడా జంతువుల ప్రజ్ఞ. ఒక ప్రజ్ఞ నుండి ఇంకొక ప్రజ్ఞలోకి చేరటానికి కొన్ని కోట్ల సంవత్సరాలు పడుతుంది. ఖనిజాలు కోట్ల కోట్ల సంవత్సరాలు తరవాత వృక్షాలుగా మారతాయి. వృక్షాలు కోట్ల కోట్ల సంవత్సరాలు తరవాత జంతువులుగా మారతాయి. జంతువులు కోట్ల కోట్ల సంవత్సరాలు తరవాత మానవుడుగా మారతాయి. మనిషి పైన ఇంకొక మూడు ప్రజ్ఞలు ఉంటాయి. అంటే మనిషిలో ఈజ్ ఈక్వల్ టూ (=) లో ఉంటాడు.

మనిషి గుండా చేతనత్వ ప్రవాహాన్నే మిధునరాశి అంటారు.

ఈ జంతువులలో కూడ అనేక రకాల శ్రేణులు ఉంటాయి. ప్రజ్ఞ యొక్క లేక చేతనత్వము యొక్క విభిన్న స్థాయిల్లో మానవీయ చేతనత్వము ఒక ట్యూబ్, ఒక సొరంగం. దీని గుండా చేతనత్వ పరిణామము పైకి / క్రిందకి జరుగుతుంది.

మానవ శరీరము యొక్క విచిత్రత, లక్ష్యము ఏమిటంటే ఇది ఒక కాండ్యూట్. దీని ద్వారా క్రిందికిగాని లేక పైకిగాని వెళ్ళవచ్చు. దీనికి అద్భుత వుదాహరణ యజ్ఞము.

అగ్ని పెంచుకుంటూ వెళితే వాయు స్థితి. అగ్ని తగ్గించుకుంటూ వస్తే ఘనస్థితి.

ఘనము - ద్రవము - అగ్ని - వాయువు - ఆకాశము.

మానవశరీరము అగ్ని వలే పని చేయాలి

అగ్ని యొక్క సంపర్కములోకి వస్తే, ఈ పరిణామము జరగాలి. ఆకాశము

1- వాయు - అగ్ని - ద్రవ - ఘన. పంచతత్వాలు. గురుదేవులు అందించిన సావిత్రి స్వరూపము పంచముఖి స్వరూపము. అంచేత ఇక్కడకి ఆవులు ఎన్ని వస్తాయి? ఐదే వస్తాయి. మానవశరీరము కాండ్యూట్, చేతనత్వము యొక్క రసస్రవంతి.

ఆకాశ - వాయు - అగ్ని - ద్రవ - ఘన

........ - ........... - ........... - మానవ - జంతు - వృక్ష - ఖనిజ

అగ్నిమీళేపురోహితం. మీరు అగ్నిగా రూపొందాలి. సంస్కారాల ఉద్దేశ్యం ఏమిటంటే ఈ చేతనత్వాన్ని మార్చటం.

ఆకాశము - వాయువు - అగ్ని - జలము - పృథ్వి

పృథ్వి - జలము - అగ్ని - వాయువు - ఆకాశము సంస్కారాల ఉద్దేశ్యం ఈ మార్పు తీసుకురావటం. ఇక్కడున్న సావిత్రీమాత ఉపస్థితి, సంస్కార మండపం, గోశాల మీ సంస్కారాలలో అద్భుతమైన మార్పులు తీసుకువస్తాయి.

అంచేత ప్రజ్ఞ మారాలి అంటే అగ్ని ఉండాలి. ప్రతీ గురువు దగ్గర ధుని ఉంటుంది అందుకే. గురుదేవులు దగ్గర అఖండ దీపం ఉండేది. మరి సి.వి.వి., లాహిరి మహాశయ అగ్నివిద్యను ఎలా ఉపయోగించుకున్నారో వాళ్ళ జీవిత చరిత్రలనుండి తెలుసుకోండి.

అగ్ని లేకపోతే ఏ గురువూ ఏమీ చేయలేడు. కాని నువ్వే అగ్నివి.

మన శరీరం థెర్మోస్టాట్‌గా మారాలి. దీనికి అద్భుతమైన ఉదాహరణ సంత్ జ్ఞానేశ్వర్ జీవితంలో జరిగిన సంఘటన. జ్ఞానేశ్వర్ కుటుంబాన్ని వెలివేశారు. గొప్ప వాళ్ళందరినీ వెలివేయటమే మన పని. మరి మీరు కూడా చూసుకోండి, మీరు గొప్పవాళ్ళు అవునో కాదో. జ్ఞానేశ్వర్ చెల్లెలికి ఒకరోజు ఎవరూ రొట్టెలు కాల్చుకోవటానికి నిప్పు దొరక్కపోతే తన వీపు మీదే కాల్చుకోమని పడుకున్నాడు. రొట్టెలు తయారయ్యాయి. మణిపూరక చక్రం.

థెర్మోస్టాట్‌గా మన శరీరం మారకపోవటం వల్ల గ్యాస్ట్రిక్ ట్రబుల్ వస్తుంది. ఆధ్యాత్మికతలో గ్యాస్ట్రిక్ ట్రబుల్‌కి మమూలు గ్యాస్ట్రిక్ ట్రబుల్‌కి తేడా ఉంది.

అంచేత గురువు జీవితచరిత్రలు నుండి మీరు అర్థము చేసుకోవలసినవి,

1. రోగనివారణ, 2. ఋణానుబంధము, 3. గురువుల జీవిత చరిత్రలలో అగ్నిని ఎలా ఉపయోగించుకున్నారు.

ఆధ్యాత్మిక జీవితంలో అగ్నిని ఉపయోగించుకున్న గురువులు. ఈ అగ్నివిద్య, అగ్నిమీళే - ఇది తెలుసున్న వాళ్ళకి రత్నములు లభిస్తాయి.

రత్నము - ప్రజ్ఞ యొక్క పరిపక్వత.

సూర్య చేతనత్వము యొక్క పరిపక్వత - మాణిక్యం (రూబి - సూర్యకాంతమణి)

చంద్ర చేతనత్వము యొక్క పరిపక్వత - ముత్యము

హోతారమ్ రత్నదాతమమ్

సూర్యుని చేతనత్వము - వేడి, వెలుతురు.

చంద్ర చేతనత్వములో చల్లదనం.

మానవశరీరంలో ఉన్న అగ్నిని గురువులు ఎలా ఉపయోగించుకున్నారు? నిముషానికి తప్పులు లేకుండా 200 పదాలు మూర్తి అని బెనారస్‌లో ఒకతను టైప్ చేసేవాడు. క్రొత్తగా నేర్చుకున్నవాడికి, అతనికి తేడా ఏమిటి? ప్రాక్టీస్.

సూర్యుడి - వేడి, వెలుతురు - ఆదివారం

చంద్రుడు - అత్యధిక చల్లదనం - సోమవారం

చల్లదనంతో పదములు, పదార్థాలుగా మారతాయి. పదము - ఆకాశతత్వము, పదార్థము - పృథ్వీతత్వము. పదము, పదార్థానికి మధ్య 3 స్థితులు ఉంటాయి. (వాయు, అగ్ని, జల). ఆదివారం నుంచి సోమవారం వచ్చే సరికి సృష్టి ఆరంభం అవుతుంది.

ఈ షిర్డీసాయి, గురువులు నేర్పదల్చుకున్నది అగ్నివిద్య. మాలిన్యమైన పదార్థం నుంచి పరిపూర్ణ పదార్థాలు అగ్ని ద్వారా వస్తాయి. మాలిన్య పదార్థాలు సంస్కరింపబడతాయి. దీనినే శ్వేదన ప్రక్రియ (చెమట ఓడ్చటం) అని కూడా అంటారు. మనిషి మిగతా సంస్కారాలు చేసుకుంటూ యజ్ఞోపవీతం దగ్గరికి వచ్చేసరికి ద్విజత్వం పొందుతాడు

మాణిక్యం (కెంపు) నుంచి ముత్యం. పదము పదార్థముగా మారే స్థాయి.

కుజుడు - వేడి ఉంటుంది, వెలుతురు ఉండదు.

చంద్రుడు - వేడి ఉండదు, వెలుతురు ఉంటుంది.

బుధుడు - ఎవడితో కలిస్తే వాడి లక్షణాలు. వేడి, వెలుతురు ఉండవు.

అగ్ని విద్య గురించి ఈ వివరాలు అర్థం చేసుకోండి. అగ్ని విద్యే పదమును పదార్థముగా మారుస్తుంది.

వాక్యము - స్పర్శ - రూపము - రుచి - వాసనలు. అందుకే పదార్థాన్ని నిప్పులో పడేసేసరికి వాసన వస్తుంది.

సి.వి.వి గారికి అగ్నివిద్య ఎక్కడ నుంచి వచ్చింది? తోక చుక్క నుండి.

దివ్య చక్షువులు అర్జునుడికి - దివి సూర్య సహస్రశః ప్రతి చోటా అగ్ని అగ్ని అగ్ని ....

అగ్ని యొక్క ఏడు స్థితులు, ఏడు జ్వాలలే ఏడు వారాలు.

1వ జ్వాల - సూర్యుడు,

2వ జ్వాల - చంద్రుడు

3వ జ్వాల - కుజుడు

4వ జ్వాల - బుధుడు

5వ జ్వాల - గురుడు

6వ జ్వాల - శుక్రుడు

7వ జ్వాల - శని

అన్నిటికంటే చల్లగా ఉండే గ్రహం - శని. అన్నిటికంటే వేడిగా ఉండే గ్రహం సూర్యుడు. కాని శనిని సూర్యతనయుడు అని కూడా అంటారు. సూర్యుని యొక్క వేడిగా పుత్రుడే శని. ఒంటి కాలు అంటే వేడి లేదు. చల్లని గ్రహం.

మన శరీరంలో అగ్నిని గ్రహించే ఏడు కేంద్రాలు

కుజుడు - శిరస్సు

గురువు - ఆజ్ఞ

శుక్రుడు - విశుద్ధి

సూర్యుడు - అనాహతం

బుధుడు - మణిపూరకం

చంద్రుడు - స్వాధిష్ఠానం

శని - మూలాధారం

అగ్ని విద్యను ఉపయోగించుకోవటం = 7 గ్రహాలను, 7 వారాలను ఉపయోగించుకోవటం.

అగ్నిగోళము చల్లారితే పృథ్వి

అగ్నిగోళము వాయువుగా మారితే సూర్యుడు

గురువుల నోటి మాట తక్షణమే పదార్థాలుగా మారటం ఈ టెక్నిక్ వల్లే జరుగుతుంది. సత్యసాయిబాబా సైంటిస్ట్ భగవంతంకి చిత్రానది ఒడ్డున ఇది చేసి చూపించారు. ఆ బంగారపు కృష్ణ విగ్రహం వేడి కూడా తగ్గలేదు. చిత్రావతి నదికి దూరంగా ఉండటం వల్ల వేడి ఉంది. లేకపోతే చల్లగానే ఉండేది.

దీపం, నీళ్ళు - అగ్ని ద్వారా పదము పదార్థముగా మారవలె.

పదము పదార్థముగా మారుటమే యోగము.

గురువులు ఉపయోగించుకునేది శరీరమనే అగ్నినే. శరీరాన్ని అగ్నిగా మార్చే విద్య యోగవిద్య.

కొంతమంది యోగులు యోగాగ్ని ద్వారా తమ శరీరాల్ని వదిలేస్తే, కొంతమంది యోగులు తమ శరీరాలను భూమిలోకి చొప్పించారు. జీవ సమాధి వారి జీవ సమాధుల త్యాగాల వల్ల శివరాత్రినాడు దీక్ష తీసుకోగలిగింది. పృథ్వి అమరత్వాన్ని పొందింది.

గురువుల రూపు రేఖలో తేడా ఉండొచ్చు స్పందనల్లో తేడా లేదు. అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్

రాబోయే వైజ్ఞానిక ఆధ్యాత్మిక రీసెర్చ్ ఏమిటంటే,

పదము - పదార్థముగా మారుట

దృష్టి - సృష్టిగా మారుట

వాక్యము - సృష్టిగా మారుట

ఇంత పెద్ద రీసెర్చ్ ఎక్కడా జరగట్లేదు. మరి ఇంత అద్భుతమైన విద్య మీరు నేర్చుకోవాలి కదా!

తల్లి గర్భంలోంచి శిశువు బయటికి వచ్చినపుడు నాభితోనే లింక్ ఉంటుంది. (మణిపూరక చక్రం, అగ్నితత్వం)

లోక్‌సాంప్ రంపా, 2వ .. జపాన్., ధ్యానం, లైట్ కాంతి, వెలుతురు

ప్రొద్దుట సూర్యుడు యొక్క కాంతి. సాయంత్రం అగ్ని యొక్క కాంతి. అగ్నిలో కూడ సూర్యుడు యొక్క అన్ని లక్షణాలు ఉంటాయి.

సూర్యుడు - (అగ్ని) - చంద్రుడు. చంద్రుడు సూర్యుడు చుట్టూ తిరగటం వల్ల తిథులు ఏర్పడతాయి.

ఈ గురువుల చరిత్ర నుండి వాళ్ళు అగ్నివిద్యను ఎలా ఉపయోగించుకున్నారో మీరు గమనించాలి.

సి.వి.వి. ఎలా ఉపయోగించుకున్నాడు, బ్లావెట్స్కీ యొక్క జీవితంలో అగ్నిని ఆవిడ ఎలా ఉపయోగించుకుంది? ఇలా ఇవన్నీ మీరు అవగాహన చేసుకోవాలి. బ్లావెట్స్కీ చుట్టలు కాల్చేవారు. సిగరెట్లు అగ్నివిద్య యొక్క దురుపయోగం.

ఇవన్నీ అవగాహన చేసుకోవటానికి స్వాధ్యాయం ఆవశ్యకతను గుర్తించి ఎక్కువ సమయం స్వాధ్యాయానికి కేటాయించండి.

## గురువుల జీవితాలలో అడుగడుగునా కన్పించే

# పరశువేది - కల్పవృక్షము - కామధేనువు

23.10.99 ఉదయం

**భారతీయ అధ్యాత్మికతలో జీవిత విధానాలు యొక్క రహస్యాలు.**

మనిషి జీవించటానికి ఏ ప్రయత్నము చేయక్కర్లేదు. ఈ విషయం యోగుల చరిత్రలు చూస్తే అర్థమవుతుంది. మహామహా మహరాజులకి కూడ వాళ్ళు వండి పెట్టేవాళ్ళు.

పరిపూర్ణమైన జీవితం తెలిసిన వ్యక్తికి ప్రకృతే అన్నీ ప్రసాదిస్తుంది.

ఈ స్కూలు ఇవన్నీ అక్కర్లేదు. ఇది వరకటి మన గురుకులాలన్నీ మొబైల్‌గా ( ఒకచోట నుండి ఇంకొక చోటకి వెళుతూ ) నడిచేవి. గురు కులానికి సంబంధించిన సాంప్రదాయాన్ని నేర్చుకోవాలి.

మన లక్ష్యము - పరివ్రాజకత్వము. 4 నెలలు అయిన తరవాత యోగి అయిన వ్యక్తి ఒకచోట ఉండకూడదు.

పరమే వ్యోమన్ ప్రతీదాన్ని ఒక నిశ్చిత పరిధిలో త్రిప్పుతూ ఉంటుంది. మానవ జీవితం కూడ నియమిత పరిధిలో తిరుగుతూ ఉండాల్సిందే.

ఆ పరిభ్రమణంలో శంకరాచార్యులు 4 కేంద్రాలు స్థాపించారు.

శంకర పీఠాలు. దానికి కొన్ని వేల రెట్లు పీఠాలు గురుదేవులు స్థాపించారు. గురుదేవుల పీఠాలకి మిగతా బ్రాంచెస్‌కి చాలా తేడా ఉంది. మున్సిపల్ స్కూల్స్‌కి - ప్రైవేట్ స్కూల్స్‌కి తేడాలు ఉండవు? ఆ తేడా.

3 స్థితులు కామమయ శరీరానికి సంబంధించినవి- కామధేనువు, కల్ప వృక్షము, పరశువేది.

**కామధేనువు, కల్పవృక్షము, పరశువేది** - వాటి మానసిక స్థితి ఉన్న ప్రతీ వాళ్ళకి ఈ మూడూ ఉన్నట్లే.

పరశువేది - తన స్పర్శలోకి వచ్చిన వాళ్ళని బంగారంగా మార్చేస్తుంది.

ప్రేమ ఖనిజ జగత్తులోంచి వచ్చే మార్పు. ప్రేమ పెరగటానికి స్వాధ్యాయం కావాలి.

అకారణ ప్రేమకి, ఎదుటివాడు ప్రేమిస్తేనే ప్రేమిస్తాను అనే బిజినెస్ ప్రేమకి చాలా తేడా ఉంది. ప్రేమతత్వము మీకు రాకపోతే మొత్తము అధ్యాత్మికత పెద్ద జీరో

ప్రేమించేవాళ్ళు బాధించరు. లవ్ ఈజ్‌గాడ్-మనస్సుని ఉపయోగించకు.

ప్రేమించటానికి క్వచ్చన్ మార్క్స్ ఉంటాయా?

కుటుంబంలో బాధలన్నీ ప్రేమరాహిత్యమే.

ప్రేమతో వసుధైక కుటుంబకమ్. ప్రేమ బంధాలు- కుటుంబ బంధాలు- సౌర కుటుంబ బంధాలు.

ప్రాణిగ్రహణ సంస్కారంతో వచ్చే మార్పు- కొన్ని వందలమంది బంధువులయిపోతారు. ప్రేమ యొక్క విస్తృతి.

వాడెందుకయ్యా ప్రేమించటం. నువ్వు ప్రేమించు.

భగవంతుడు భక్తుడికి వశమైపోతాడు- ప్రేమయొక్క పరాకాష్ట.

ఎదుటివాడు నేను చెప్పినట్లు వినాలి. ప్రేమలేదు. ప్రేమను నటించినా ప్రకృతి రిజల్ట్ ఇచ్చేస్తుంది.

సంపూర్ణ శక్తులు పొందాలి అంటే ప్రేమ ఉంటే తప్ప మిగతావి రావు.

ప్రేమలు ఉంటే బంధాలు పోవు. ఎదుటి వాడు నాకు అనుగుణ్యంగా జీవించాలి అంటే అది ప్రేమరాహిత్యమే.

కల్పవృక్షము - కల్పవృక్షము క్రింద కూర్చుని ఏది అనుకుంటే అది జరిగిపోతుంది. భౌతిక జగత్తులో ఏది కావాలన్నా పనిచేయాలి, తపస్సు చేయాలి. ఎంత తపస్సు చేస్తే అంత దగ్గరగా కల్పవృక్షము ఉంటుంది.

వచ్చిన సంకల్పాన్ని చేతనయినంతగా తక్షణమే చేయండి. అక్షరాభ్యాసంలో తక్షణమే పనులు చేసే అలవాటు నేర్పేవారు.

తక్షణమే చేయండి. కాని కామన్‌సెన్స్‌తో చేయండి.

ఋషులు చేసిన తపస్సు, కళ్ళు మూసుకుని కూర్చోలేదు. పదమును పదార్థముగా మార్చారు.

చీర కావాలి - కల్పము, చీర కొనుక్కొచ్చాం- సంకల్పము అనేకమంది

వ్యక్తుల సామూహిక ప్రయత్నం చీర తయారి. ఒక కణము తరవాత ఒక కణము, ప్రతి విత్తనాలు నాటటం. ఎరువులు, కోయటం, అమ్మటం, అల్లటం, అద్దకం, మార్కెటింగ్ - నాకు చీర కావాలి అనే కోరిక అనేక తపశ్శక్తుల కలయిక.

సామూహిక తపఃశక్తి మానవుడు అభివృద్ధి చేసుకున్నాడు. ఋషుల యొక్క సామూహిక ప్రయత్నాన్ని మీరు ఉపయోగించుకోలేదా?

గురువుల ప్రతిజ్ఞ - భూమిని స్వర్గముగా మార్చాలి. మీరు అమరులుగా మారాలి- ఇద మీ మొదటి లక్ష్యము అవ్వాలి.

జీవించటానికి పాలు కావాలి కదా కామధేనువు. నేను ఆత్మను అనే భావన కామధేనువు.

నేను బ్రహ్మని నువు బ్రహ్మవే. అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్. ఆ చేతనత్వము యొక్క కంటిన్యుటీ.

కోరికలు తీరటానికి కావలసిన మానసికస్థితి మీరు తెచ్చుకోగలుగుతే నువు ఎవర్ని అడుక్కోవక్లేదు.

నువు ప్రేమించటం మొదలెడితే నీచుట్టూ నిన్ను ప్రేమించే వాళ్ళు ఏర్పడతారు.

మిలట్రీకి, ఆశ్రమవాసులకి తేడా. పనికిరాని వాళ్ళని మాత్రం ఇక్కడ ఉండినవ్వం. కొంచెం సీరియస్ అయితే మీరు అంత గొప్పవాళ్ళు అయిపోతారు.

మొట్టమొదట కావలసింది ప్రేమ. కోపం వచ్చింది అంటే ప్రేమరాహిత్యమే.

బాధలన్నీ కేవలం శరీరానికే. గాలి, నీరు, నిప్పు మొదలైనవి సూక్ష్మ శరీరాన్నే ఏమీ చేయలేవు. ఇంక అత్మను ఏం చేయగలవు?

పరమేవ్యోమన్‌లో నీకొక ప్రత్యేక పాస్ వర్డ్ ఉంది. ఆ పాస్ వర్డ్ వల్ల ఈ శరీరాలు ఏర్పడతాయి. మనకి ఆ పాస్‌వర్డ్ తెలీదు, గురువులకి తెలుసు.

| | |
|---|---|
| **పరశువేది** | **( ప్రేమ )** |
| **కల్పవృక్షము** | **( తపస్సు- తక్షణమే పని )** |
| **కామధేనువు** | **( నేను ఆత్మనే అనే భావన. )** |

## పదమును పదార్థముగా మార్చుటలో

# గురువులు ఉపయోగించిన అగ్నివిద్య

**23.10.99 సాయంత్రం.**

మానవ జీవితము యొక్క ఏకైక లక్ష్యము ఆధ్యాత్మికత. అది ఇక్కడ జీవించాలి మీరు.

ద సైన్స్ ఆఫ్ కాన్సియస్‌నెస్. ప్రజ్ఞ యొక్క విభిన్న స్థాయిలు. 3 స్థాయిలు అందరికీ సర్వవిదితమే. ఒకేసారి 3 స్థాయిలను ఉపయోగించుకునే విద్య యోగవిద్య

ఆధునిక విజ్ఞానం గొప్పదనం ఏమిటంటే అది స్వప్నావస్థకి, జాగ్రదావస్థకి లింక్. భారతీయ ఆధ్యాత్మికత అంటే స్వప్నావస్థ+జాగ్రదావస్థ+నిద్రావస్థ.

కలల ప్రపంచం అదొక లోకము. చేతనత్వము యొక్క అవగాహన జాగ్రదావస్థలోను, నిద్రావస్థలోను కంటిన్యూ అయితే అది యోగము.

యుక్త స్వప్నావ బోధస్య - యోగము మీ దుఃఖాలను పోగొట్టాలి అంటే యుక్తాహార విహారస్య యుక్త చేష్టస్య కర్మసు యుక్త స్వప్నావ బోధస్య - స్వప్నములో మీరు ఎక్కడికి వెళ్ళదల్చుకున్నారో అక్కడికి వెళ్ళాలి.

స్వప్నాలకి అవతారాలకి చాలా దగ్గర సంబంధం ఉంది. ప్రతీ అవతారమూర్తి యొక్క తల్లిదండ్రులు ముందే స్వప్నంలో ఆ విషయాన్ని దర్శించారు.

స్వప్నావస్థని అర్థం చేసుకోలేని వ్యక్తి రాజుగా లేకపోతే ఆ రాజ్యంలో ఉండొద్దు అని చెప్పేవారు. కలల్ని విశ్లేషించే వాళ్ళు ఉన్నారు కాని, ఆ విశ్లేషణ జాగ్రదావస్థలో, ఇక్కడ ఉండి చేస్తున్నారు. అక్కడికెళ్ళి చేయలేకపోతున్నారు.

5 రకాలైన స్వాప్నిక జగత్తులు ఉంటాయి.

1వ కల - ఒత్తిడి, మాలిన్యాలు పోగొట్టేవి. 90% ఇటువంటి కలలే.

2వ రకం - 6 నెలల ముందే ఫలానా రోగం రాబోతోంది అని విశాలమైన ఆ మనస్సు అనే కంప్యూటరు గుర్తించి చెప్తుంది. ఇవి రోగములను నివారించేవి.

3వ రకం - భవిష్యవాణి

4వ రకం - మానసిక స్థితుల్లో వచ్చే చేతనత్వపు స్థాయిలు ఆల్ఫా, బీటా, గామా.

5వ రకం - గురువులతో ముఖాముఖి.

గురువు ఎప్పుడూ స్వాప్నిక జగత్తులో లభిస్తాడు.

మీరు గురువుల యొక్క చరిత్రలను అధ్యయనం చేసి 5 రకాల స్వప్నాల విశ్లేషణ చేయాలి.

బ్రెయిన్ అనేది మనస్సు, శరీరాల యొక్క లింక్ అది. కాని ఏ మనస్సు ఎక్కడుందో ఇంత వరకు ఏ సైంటిస్టు చెప్పలేకపోయాడు. అంచేత ఆ మనస్సు ఎక్కడుందని? మనస్సు ఎక్కడుందో ప్రయత్నం చేస్తే, సర్వత్రా ఉంది.

మనస్సుకి టైము, స్పేసు లేవు. అంచేతే 5 యేళ్ళ నాటి సంఘటనని ఇప్పుడూ అలాగే ఫీలవుతాం. మీరు ఆలోచించిన ప్రతీ ఆలోచనా మనస్సులో రికార్డ్ అవుతుంది. దానినే ఆకాసిక్ రికార్డ్ అంటారు. మనం చిత్రగుప్తుడి చిట్టా అంటాం. మనస్సు ఆకాసిక్ రికార్డ్ పరిశీలించి భౌతిక జీవితానికి అవసరమైనవి ఇస్తుంది.

అగ్ని విద్య - పదము పదార్థముగా మారుట. యాపిల్ అనే పదముకు చేతిలో కన్పించే పదార్థము. వెంటనే పదము పదార్థముగా మారితే యోగి.

పదము ఇంకొక పదార్థాన్ని ప్రభావితం చేస్తుంది.

పదము పదార్థముగా మారటానికి చేసే ప్రక్రియే తపస్సు. పదము సాక్షాత్కరించే వరకు ఈ తపస్సు జరుగుతుంది. యోగులకి వాళ్ళ వాళ్ళ ఇష్ట దేవతా సాక్షాత్కారం పదము పదార్థముగా మారటమే. ఋషులు ఈనాడు పూర్వపు తపస్సులకి బదులుగా ఇచ్చిన పార్ట్‌టైమ్ తపశ్చర్య సమర్థ సద్గురు స్పర్శ ధ్యాన విధానము.

ఈ సృష్టికి ఫండమెంటల్ ఎలక్ట్రో మేగ్నటిక్ తరంగాలు అని చెప్తున్నారు. మన శరీరాలు కూడ విద్యుదయస్కాంత పదార్థాలే.

శబ్దము యొక్క బ్రహ్మత్వము. శబ్దము యొక్క సృజనాత్మకతే ఆధ్యాత్మికత.

పదము పదార్థముగా 3 స్థాయిల్లో మారుతుంది.

యుధిష్ఠరుడు, భీముడు - అర్జునుడు - నకుల సహదేవులు

యుధిష్ఠరుడు - విల్ పవర్.

భీముడు - వాయువు, తరంగాలు, వైబ్రేషన్స్.

ఈ వైబ్రేషన్స్ అగ్ని (అర్జునుడు) గుండా వెళ్ళాలి.

పదమును పదార్థముగా మార్చే అగ్ని మానవశరీరము. అంచేత మానవశరీరానికి ఇంత విలువ. ఈ అతి దుర్లభమైన మానవశరీరమును మనం ఎందుకు ఉపయోగించుకుంటున్నాం?

వాయువు జలముగా అగ్ని ద్వారా జరగాలి. టెంపరేచర్ డౌన్ అయితే భాష్పీకృత స్థితి నుండి జలముగా మారుతుంది. జలములోని వేడి తీసేస్తే పృథ్వి ఏర్పడుతుంది.

2 నెలల్లో వాయువు నుండి ఆకాశం ఎలా ఏర్పడుతుందో మీరు తెలుసుకోవాలి.

మంచు గడ్డ - నీరు - ఆవిరి - నీరు అనే శబ్దము (ఆకాశము) - ఇది మొత్తము తపశ్చర్య యొక్క రహస్యం. గడ్డ- జలం - భాష్పీకృత స్థితి - ఇంకా వేడి చేస్తే నీరు అనే శబ్దముగా మారాలి.

అగ్ని మారకుండా తన ఉనికిని ఉంచుకుంటోంది.

సూపర్ అగ్ని = శబ్దము.

గురువుల జీవిత చరిత్రలు చదివి, ఏ విధానాన్ని అవలంభించి వాళ్ళు శబ్దమును పదార్థముగా, పదార్థము శబ్దముగా మార్చారో గమనించాలి.

మనస్సు అనే పదము వల్ల ఏర్పడే పదార్థము మనకి అవగాహన లేదు. అది అగ్నివిద్య వల్ల వస్తుంది.

సంపూర్ణ వేద విజ్ఞానము అగ్నితో ప్రారంభమవుతుంది. అగ్నిమీళే పురోహితం

పొలిటికల్ లీడర్ పదాలలోని స్ఫూర్తి, వేడి ప్రజాభిప్రాయాన్ని మార్చేస్తాయి. ప్రజాభిప్రాయాన్ని పదాలు మార్చేస్తాయి. అగ్నివిద్య యొక్క మేజిక్ అది. పదములతో మీ మానసిక స్థితి ఎలా మారిపోతోంది?

శబ్దముల యొక్క సామర్థ్యము ఆకాశతత్వములో ఉంటుంది.

బ్రహ్మ ఊహ జరిగి పోతుంది. మన ఊహలు జరగవు.

పదార్థము, జలము, అగ్ని, వాయువు, ఆకాశం - వీటి మధ్య సమన్వయం యోగవిద్య.

అగ్ని ఉపయోగించుకోవటంతో నాగరికత మొదలయింది. చక్రము, అగ్నే మొత్తము సివిలైజేషన్‌కి కారణం. ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ మొత్తం చక్రాలే కదా! పదార్థము అగ్ని ద్వారా ఆకాశతత్వములో లీనం అవుతుంది.

శబ్దములో చక్రీయ క్రమము. శబ్దము చక్రీయ అవృత్తిలో ఉంటుంది. అంచేతే రామ అనలేకపోతే మరా అనమన్నారు. పదములు పదార్థములు ఎలా మారతాయో కొంచెం ప్రయత్నం చేస్తే ఆ అవగాహన మీకు వచ్చేస్తుంది.

చక్రీయ అవృత్తుల యొక్క ఫలితమే పదార్థము. పదార్థము ఏర్పడాలి అంటే వృత్తం కావాలి. మన శరీరాలన్నీ పరమాణువుల సముదాయమే. ప్రతీ ఇండివిడ్యువల్ పరమాణువు వృత్తమే, చక్రమే. మనం అంతా సున్నాలమే, వృత్తాలం. మన సౌరకుటుంబం కూడా పెద్ద వృత్తం. అంచేతే దేవతా సాక్షాత్కారానికి కూడా 108 పూసలు (వృత్తాలు) కలిగిన మాలతో (వృత్తము) చక్రాకారంలో త్రిప్పాలి.

కాలచక్రము - మొత్తము 7 రోజుల చక్రమే మన జీవితం. ఏదైనా ఒక పదము పదార్థముగా ఆవిర్భవించాలి అంటే చక్రములో ఆవిర్భవిస్తుంది.

అక్షర లక్షలు చేస్తే శబ్దము మూర్తీభవిస్తుంది. శబ్దము = అగ్ని.

అగ్నిని పెంచుకుంటూ వెళితే ఆకాశం. అగ్నిని తగ్గించుకుంటూ వస్తే పృథ్వి.

పృథ్వే కాకుండా ఇంకా 7 క్రింద తలాలు ఉన్నాయి. అరవిందో ఈ అధోలోకాలు గురించి చెప్పాడు. పైకి వెళ్ళటానికి ఒక చక్రము నుంచి ఇంకొక చక్రములోకి జంప్ చేయాలి.

(60) సెకండ్స్ చక్రం - (60) నిముషాల చక్రం - (24) గంటల చక్రం - ఒక రోజు. ఈ 24 సంఖ్య యొక్క ప్రాముఖ్యత తరవాత ఆలోచిద్దాం. సెకండ్స్ చక్రం మీద మొత్తం కాలచక్రం ఆధారపడి ఉంది. అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్.

1. అగ్నివిద్యే ఆధ్యాత్మికత.

2. శబ్దమునకు అగ్నికి తేడాలేదు.

3. శబ్దము పదార్థముగా మారాలంటే చక్రీయక్రమం ఉండాలి.

2000 సంవత్సరంలో ఇవన్నీ సైంటిఫిక్‌గా నేర్చుకుంటారు.

## ఆధ్యాత్మిక జీవితంలో

# ప్రతి పూర్ణిమ గురుపూర్ణిమే!

**24.10.99 ఉదయం**

ఆధ్యాత్మిక జీవితంలో పూర్ణిమ ప్రభావం చాలా ఎక్కువ.

ఆధ్యాత్మికత ద్వారా మన చేతనత్వము, మన ప్రజ్ఞ మారాలి. చుట్టుప్రక్కల వాళ్ళలా ఉండి ఆధ్యాత్మికతలో ఉన్నామంటే తప్పు.

ప్రతి పూర్ణిమ గురుపూర్ణిమే. ప్రతి పూర్ణిమకు ఒక మెట్టు దాటాలి.

ప్రతి అమావాస్యకి టెస్ట్ పెట్టుకోవాలి. లయం. లయం. తరవాత నూతన సృష్టి జరుగుతుంది. కృష్ణ పాడ్యమి చాలా మంచిది.

రాత్రి నిద్రపోతున్నారు, మీకు లయమే, సృష్టి లేని స్థితి. సృష్టి లేని స్థితిలో లయం అయ్యారంతే. నాశనం అవలేదు.

లయం అయితే ఎక్కడున్నారో అక్కడే ఉంటారు. అదే సంబంధ బాంధవ్యాలతో లేస్తారు.

లయం అయ్యే స్థితిలో పరిపూర్ణతకు పూర్ణిమను ఉపయోగించుకోవాలి.

5 రోజుల పూర్ణిమ- పూర్ణిమకు ముందు రెండు రోజులు, పూర్ణిమకు తరవాత రెండు రోజులు, పూర్ణిమ.

సుధాసాగర మధ్యస్థ - పరిపూర్ణమైన సాధన అంటే అమరత్వాన్ని సాధించటం. అమృతసాగరం మధ్యలో పరమే వ్యోమన్. పరమే వ్యోమన్ లయం కాదు. అక్కడ లలితాదేవిని ధ్యానం చేస్తే అమరత్వం వస్తుంది. ధ్యాత్వా శ్రీ లలితాంబికా.

ఈ మౌన స్థితే అమరత్వము. ఈ మౌన, లయ స్థితిలో ఏమీ లేవు. కానీ అందులోనే అన్నీ ఉన్నాయి.

రకరకాల రోల్స్ అన్నీ రాత్రి మీరు నిద్రపోయినప్పుడు లయం అయిపోతాయి. రాత్రి ఎలా నిద్రపోతారో తిరిగి అదే స్థితితో మేలుకుంటారు. కాని జ్వరంగా ఉండి, పడుకునే ముందు మాత్ర వేసుకుంటే రోగ నివారణ అయిలేస్తారు.

లయం అయ్యేముందు విశేష ప్రక్రియతో మీ స్థితిలో మార్పు తేచ్చుకోవచ్చు. పూర్ణిమ నాడు ఉద్రేకాలు అవీ ఎక్కువగా ఉంటాయి. పరిపూర్ణత బీజాలు పూర్ణిమనాడే వేసుకోగలరు. ప్రతి పూర్ణిమ మీకు ఒక అవకాశం. మాస శివరాత్రినాడు లయమైపోయిన వ్యక్తిత్వము, అమావాస్య తరవాత వచ్చే పాడ్యమి రోజున లేవాలి.

కాలచక్రాన్ని 2 రకాలుగా విభజిస్తాం. వృత్తము రెండు సగాలుగా ఉంటుంది.

చక్రీయ గమనము ఉంటే తప్ప పదార్థము రాదు. సెకండ్స్, నిముషాలు, గ్రహాలు, ఎలక్ట్రాన్స్ - అన్నీ చక్రీయ గమనంలో ఉంటాయి.

నిజమైనటువంటి సాధకుడు చక్రీయ క్రమాన్ని అర్థంచేసుకోవటానికి ప్రదక్షిణ చేస్తాడు. ప్రదక్షిణ అర్థం అయిన వాడికి పాపాలు ఉండవు. ప్రదక్షిణలో అడుగు అడుగుకి పాపం పోవాలి.

పరిణామక్రమానికి అనుగుణ్యముగా ఉన్న అడుగు పుణ్యం.

పరిణామక్రమానికి అనుగుణ్యముగాలేని అడుగు పాపం.

కాలచక్రగమనపు జ్ఞానము పూర్ణిమనాడు లభిస్తుంది.

చంద్రుడు శిరస్సు మీద ఉన్న దైవాలు - శివుడు, లలిత, దత్తాత్రేయుడు.

చంద్రుని అంశ ఉన్న దేవతశక్తి మీకు కాలచక్ర గమన జ్ఞానం ఇస్తారు. శివుడికి ఇంకొక పేరు - మహాకాలుడు.

కుక్క - కాల భైరవుడు. ప్రతీ జంతువు యొక్క శరీరము ఒక విశేషమైన ప్రజ్ఞ లేక మానసిక స్థితి యొక్క పదార్థమే.

కాల చక్రభ్రమణం గురించి, ఏర్పడే పదార్థాలు గురించి అవగాహన చేసుకోవాలి. తల్లి గర్భంలోని శిశువుకి 270 రోజుల్లో పూర్ణత్వం వస్తుంది. కాల చక్రం చేసే మార్పులు అర్థమైతే 1 నెలలో ఆ మార్పులు తేచ్చుకోవచ్చు.

పూర్ణిమా ధ్యానం - నిరాశీ ధ్యానం ఒక నెల రోజుల్లో మొత్తం కాల చక్ర జ్ఞానం పొందవచ్చు. కాలమే పదార్థముగా మారుతుంది. కాలము గమనము ఉంటేనే తెలుస్తుంది. జ గత్ - గతి నుండి పుట్టినది.

కాల చక్రభ్రమణము - చరిత్ర పునరావృత్తం. ఇక్కడ కూర్చున్నామంటే ఇది వరకు ఇలాగే కూర్చుని ఉంటాం. స్థాయి మారొచ్చు, స్థితులు మారొచ్చు.

పూర్ణిమనాడు అమావాస్యతో మెదలవుతుంది. నిత్యపూర్ణిమ.

డిశంబరు 99 వరకు ఈ విషయాలలో ప్రాక్టికల్స్ జోలికి వెళ్ళకండి.

వృత్తీయ గమనము ద్వారా పరిస్థితుల యొక్క ఉనికి ఎలా వస్తుంది?

సూర్యుని, చంద్రుని చక్రీయ గమనాల వల్ల కృష్ణ పక్షం, శుక్ల పక్షం ఏర్పడుతున్నాయి. శుక్ల, కృష్ణ పక్షముల ద్వారా చేయగలిగే యాజనము.

మానవ శరీరము ఋగ్వేద సూక్తముల యొక్క చక్రీయగమనము. ప్రతీ చోటా చక్రీయగమనమే.

చక్రీయ గమనము దాటితే, చక్రము పద్మముగా మారుతుంది. మూలాధార చక్రము మూలాధార పద్మముగా మారుతుంది. పద్మము నీళ్ళల్లో ఉన్నా, సూర్యుడు వైపు దృష్టి ఉంచుతుంది. చక్రీయ గమనములో కదలకుండా ఉన్నది సూర్యుడు. కుడి కన్ను సూర్యుడు, ఎడమ కన్ను చంద్రుడు. వాటిని పట్టుకోవాలి.

మొత్తము సృష్టి రహస్యము చక్రములో ఉన్నది. సుదర్శన చక్రము - పరిపాలనా వ్యవస్థ. చక్రీయ గమనము - అణువు నుండి బ్రహ్మండము వరకు వీల్స్ వితిన్ వీల్స్.

చక్రము యొక్క విభిన్న స్థితులు, లయం - సృష్టి. ఉన్మేష నిమిషోత్పన్న విపన్న భువనావళిః ఎప్పుడు కావాలంటే అప్పుడు సృష్టిలో ఉంటావు లేక బయటకి వచ్చేస్తావు.

పూర్ణిమా ధ్యానం - నఖ శిఖ పర్యంతం - మీన రాశి మెడిటేషన్ నుండి మేష రాశి మెడిటేషన్ వరకు. ఓం నమో భగవతే వాసుదేవాయ అనే ద్వాదశాక్షరి.

సుదర్శన చక్రానికి అనుగుణ్యంగా జీవించిన వాళ్ళు సుఖపడతారు. సుదర్శనం ముందు నేర్చుకోవాలి. లయము, సృష్టి, లయము, సృష్టి నీ చేతుల్లోనే ఉన్నాయి.

చక్రవర్తి - చక్రములో చరించే వాడు ఎప్పుడు ఏ విధంగా చేస్తే ఏం జరుగుతుందో తెలుసుకుని చేసేవాడు - చక్రవర్తి.

చతుర్దశి తిథుల, చతుర్దశ భువనాల రహస్యం. 14 భువనాల సృష్టి నిర్మాణ పరాకాష్ట పూర్ణిమ రోజున ఉంటుంది.

ప్రతి పూర్ణిమ జ్ఞాన పూర్ణిమే, గురు పూర్ణిమే. వారాల చక్రము, నక్షత్రాలు చక్రము. అన్నీ చక్రాల పరాకాష్ట, లయము పౌర్ణమి రోజున ఉంటుంది.

## మహాకాల చక్రభ్రమణములో

# పదము పదార్థముగా మారుట

**24.10.99 సాయంత్రం**

**మహాకాల చక్రవర్తి సామ్రాజ్యస్థాపన!**

ఇక నుండి మీ యొక్క రియాక్షన్ బట్టి క్లాసులు ఉంటాయి. ప్రొద్దుట చెప్పిన పని సాయంత్రానికి, సాయంత్రం చెప్పిన పని రేప్రొద్దుటకి పూర్తవ్వాలి. నేర్చుకోవాలి, ఆ స్థితికి వెళ్ళాలి అనే కోరిక ఒకటీ సరిపోదు. అది ఆచరణలో కన్పించాలి. చెప్పిన విషయాలు మీరు చదివేరా లేదా అని చూసే ఓపిక లేదు.

మీ స్థాయిని నేను కించపర్చట్లేదు. టైమ్ వేస్ట్ చేసుకోవటానికి నాకు టైమ్ లేదు. డిశంబరు 99లోగా 18 పురాణాలు, 18 ఉపనిషత్తులు, 4 వేదాలు పూర్తి చేసేస్తాను.

ఊ ఊ ఊ ఊ .... కోట్ల కోట్ల పరిణామక్రమాన్ని ఇది తగ్గించేస్తుంది. ఇదంతా మీ మీద ఆధారపడి ఉంటుంది.

కాలచక్రము యొక్క భ్రమణమే పదమును పదార్థముగా మార్చును. కాలచక్రము యొక్క భ్రమణమే పదమును పదార్థముగా మార్చే పరిస్థితులు ఏర్పరుస్తుంది.

ఆ పరమేవ్యోమన్ దిగుతుందా, దిగదా అనేది వాళ్ళ శరీరాలలో ఉన్న ద్వాదశరాశులు, ఊర్లో ఉన్న ద్వాదశరాశులు బట్టి ఉంటుంది.

ఉన్మేషనిమిషోత్పన్నా విపన్న భువనావళి - కళ్ళు మూసి తెరిచే లోపల ఈ సృష్టి అంతా లయం అవుతుంది, సృష్టింపబడుతుంది.

బ్రహ్మ యొక్క సంకల్పానుసారము ఈ సృష్టి జరుగుతుంది. వాయుదేవుడు వాయుదేవుడులా ప్రవర్తించాలి, అగ్నిదేవుడు అగ్నిదేవుడులా ప్రవర్తించాలి. ఈ పంచ మహాభూతాలు, పంచ భూతాలు గురించి మాట్లాడటం లేదు, పంచ మహాభూతాలు గురించి. విష్ణువు - మహా విష్ణువు. గణపతి - మహాగణపతి. ఈ పంచమహాభూతాలు 49 గణాలుగా ఏర్పడతాయి.

అమరులను, దేవతలను అనిమేషులు అంటారు. ఆవు యొక్క కళ్ళల్లో ఆ అనిమేషత్వము కన్పిస్తుంది. అవి రెప్పవాల్చవు అనటంలేదు, కాని వాటి కళ్ళు చాలా స్థిరంగా ఉంటాయి. స్థిరత్వము.

మహాకాల చక్రవర్తి యంత్రములో మీరు పిండాండ బ్రహ్మాండ సమన్వయాన్ని గమనించాలి. సెకండ్ల ముల్లు - నిముషాల ముల్లు - గంటల ముల్లు - రోజులు - సంవత్సరాలు - యుగాలు - మన్వంతరాలు .....

ఏదైనా పదార్థాన్ని సృష్టించాలి అంటే అది చక్రీయగమనంలో ఉండాలి.

మన్వంతరము - 72 మహాయుగాలు

14 మన్వంతరాలు - బ్రహ్మగారి ఒక రోజు (పగలు)

72 x 14 = 1008 మహాయుగాలు.

2016 మహాయుగాలు - బ్రహ్మగారి ఒక రోజు.

హనుమంతుడి యొక్క విచిత్రత అర్థం చేసుకుంటే అతని జీవితంలో ఈ పంచ మహాభూతాల ప్రభావం అర్థం అవుతుంది. అతను ఎవరు? వాయుపుత్రుడు (వాయుతత్వం). జలతత్వం దాటాడు. పృథ్వీతత్వ కూతుర్ని కలిశాడు. ఆకాశతత్వంలో ఎగిరాడు. అగ్నితో మండించాడు. రామాయణ మహాభారతాల్లోని ప్రతి సంఘటనా సాధనాపరమైనదే.

దేవతాశక్తుల ఆధిపత్యాన్ని మహాగణపతి ఎలా పొందాడో కథ తెలుసుకదా! కుమారస్వామి తన మయూరవాహనంతో చాలా స్పీడ్‌గా ప్రపంచాన్ని చుట్టివస్తే, ఈయన తన శివపార్వతులు (శరీరం) చుట్టూ తిరిగాడు.

మీ శరీరాన్ని మీరు అర్థం చేసుకోగలుగుతే మొత్తం సృష్టి అర్థమైపోతుంది. అది మీరు ప్రయత్నం చేయట్లేదు. ప్రయత్నలోపం జరుగుతోంది. అందుకు బాధపడేది. సెకండ్స్ ముల్లు పట్టుకోండి, గడియారం ఆగుతుందో లేదో చూడండి.

షడ్దర్శనాలు - ఈ సృష్టిని 6 రకాలుగా దర్శించారు. కణాదుడు - మూలాధారం. అంతా భౌతికజగత్తుగా దర్శించాడు. అలా...

భగవద్గీతలో ఉన్న 6 దర్శనాలను గమనించండి. భగవద్గీత విశ్వరూప దర్శనానికి నాంది. 6 రకాలైన దృష్టికోణాలు ఎలా ఉంటాయో గమనించాలి. మీ శరీరంలో ఇది ఎక్కడుందో అది పట్టుకోవాలి. అఖండమండలాకారం వ్యాప్తంయేన చరాచరమ్.

పతంజలి యోగసూత్రాలు షడ్దర్శనాలలో ఒకటి. అది పరిపూర్ణం కాదు. ఇక్కడ మీరు నేర్చుకుంటున్నది సమగ్రమైన విద్య. దీనినే అరవిందో ఇంటెగ్రల్ యోగా అన్నాడు.

కాలచక్రము మీకు అర్థమైపోతే మొత్తము యోగవిద్య అర్థమైపోతుంది. వేదపురుషుడికి జ్యోతిష్యము కన్ను.

దేవతవై దేవతను పూజించాలి. సన్యాసి దేవతాన్యాసం బాగా చేస్తాడు. మనదేశంలో భ్రష్టుపట్టిపోయిన అనేక పదాలు, ఆచారాలలో ఇది ఒకటి. సన్యాసి దేవాతార్చన చేయకూడదు అంటారు. అసలు బాగా చేయగలిగేది సన్యాసే.

కాలచక్ర భ్రమణంలో పదము పదార్థముగా మారుట.

1,92,00,000 సంవత్సరాల క్రిందట (1988నాటికి) మానవ ఆవిర్భావము జరిగింది. జంతువులలో ఉన్నటువంటి అహంకారము మనుషుల ఆవిర్భావమునకు కారణమైంది.

అహంకారము యొక్క ప్రవేశము - నేను ఈ శరీరము అనే భావన.

ఈ మానవశరీరము నేను అనే భావన 3 రకాలుగా ఏర్పడుతుంది. ఇది చంద్రగోళములో ఏర్పడింది. పిండాండ బ్రహ్మాండ సమన్వయము.

నా యొక్క అహంకారము, చేతనత్వము పదార్థముగా మారింది. కాలచక్రభ్రమణంలో పదములే పదార్థములుగా ఏర్పడతాయి.

భూమికి చంద్రుడు ఉపగ్రహం. సూర్యుడు గ్రహము కాదు, నక్షత్రము. చంద్రుడు ఉపగ్రహము, గ్రహము కాదు. మనం ఆరంజ్ బుట్టలోంచి చంద్రుడులోంచి క్రిందకి దిగాం. ఇప్పుడు ఆ రంగే అడ్డుతగులుతోంది. అంచేత కాషాయాన్ని వదలాలి. మోక్షసన్యాస యోగం.

చంద్రమండలంలోంచి పృథ్విలోకి ఎలా అవతరించామో అర్థం చేసుకోండి. దేవాలయ తలుపులుపై ఉన్న 49 గంటలు పరిణామక్రమాన్ని తెలుపుతాయి.

రాబోయే వైవస్వత మన్వంతరపు మనువు మాస్టర్ మౌర్య. ఆయన మంత్రి, ఎడ్యుకేషన్ మినిస్టర్ - కె. హెచ్. ఈ మనువే (మౌర్య) అక్బర్ చక్రవర్తిగా పుట్టాడు. దీన్-ఇల్లాహి అని వరల్డ్ రెలిజియన్‌కి బీజాలు నాటాడు.

**మొదటి కిరణము - సంకల్పము**

**రెండవ కిరణము - లవ్ / విజ్‌డమ్**

మాస్టర్ మౌర్య, సావర్ణిక మన్వంతరపు ఎడ్యుకేషన్ మినిస్టర్ వీళ్ళిద్దరు కోయవాళ్ళుగా పుట్టారు.

ఈ పరిణామక్రమానికి సంబంధించిన వివరాలు అన్నీ మీకు అరవిందో డివైన్ ప్లాన్‌లోను, మెహర్‌బాబా డివైన్ ప్లాన్‌లోను, పురాణాలలో, థియోసాఫికల్ సొసైటీ బుక్స్‌లోను దొరుకుతాయి.

కాలచక్ర భ్రమణంలో అహంకారము మానవశరీర పదార్థములుగా ఏర్పడింది. ఇది ఎన్ని కోట్ల సంవత్సరాల లింకో అర్థం చేసుకోండి. ఈ కోయవాళ్ళు ఉయ్యాలలో ఉన్న కోయగూడెపు యువరాజుకి కాపలాగా కుక్కని పెట్టి వేటకి వెళ్ళినప్పుడు శత్రువులు దాడి చేశారు. శత్రువుల నుండి పిల్లవాడ్ని రక్షించటానికి కుక్క విశ్వప్రయత్నం చేసి కుక్క చచ్చిపోతుంది.

చనిపోతున్న క్షణంలో కుక్క మానవీయ ఆత్మగా మారింది. ధర్మ యుద్ధంలో ప్రాణం వదలటంలాంటి క్షణాలలోనే జంతువులు మానవులుగా మారతాయి.

చంద్రగోళంలోనే విజార్డ్‌లాంటి జంతువు పిల్లవాడ్ని ఆడిస్తూవుండగా శత్రువులు దాడిచేస్తే ఎదుర్కొని చచ్చిపోయి, అది కూడా మానవీయ ఆత్మగా మారింది.

సాధనలలో మీరు సాధించారా లేదా అన్నది ప్రధానం కాదు, అటెంప్ట్ చేశారా లేదా అది ప్రధానం. మీరు ప్రయత్నం ఎంత చేశారు అది ముఖ్యం.

ఇంకొక సంఘటన భూమిపై అట్లాంటిక్ కాలంలో (రఫ్‌గా ఈజిప్షియన్ టైమ్) జరిగింది. ఒక సేనాధిపతికి రాజకుమారుడ్ని రక్షించే బాధ్యత అప్పజెప్ప బడింది. మళ్ళీ అటాక్. కాపలాగా ఉన్న సేనానాయకుడు హోరాహోరీ పోరాడి పడిపోయాడు. అతన్ని రాజకుమారుడు చేతులతో ఎత్తుకుని రాజు కాళ్ళ దగ్గర పడేశాడు. రాజు ఏం కావాలి అన్నాడు. నీ పదసేవ కావాలి అన్నాడు.

**ప్రేమ వల్ల మానవజన్మ పొందవచ్చు. సేవ వల్ల మానవజన్మ పొందవచ్చు.**

ఎప్పుడు ఎప్పుడు ఆ గురువులు వస్తారో అప్పుడు అప్పుడు ఆ సేనానాయకుడు కూడా అప్పట్నుంచి వస్తూనే ఉన్నాడు.

ఇంకొక సంఘటన చంద్రమండలంలోనే జరిగింది. శత్రుదేశపు యువరాజుని జైల్లో పెట్టారు. అతని కోసం నియమించిన పురోహితుడు

యువరాజు వ్యక్తిత్వానికి సంతృప్తి చెంది ఆ చోటు దాటి వెళ్ళకు అని చెప్పి అతనికి స్వేచ్ఛ ఇస్తాడు. ఒకసారి కోయగూడానికి నిప్పు అంటుకుంది. ఆ చోటు దాటి వెళ్ళకు అనే నియమాన్ని పాటించి యువరాజు కాలిపోయాడు. ఆ విధంగా అతని వ్యక్తిత్వం డెవలప్ అయింది. సంకల్పం.

సంకల్పం, ప్రేమ, సేవ - వీటి వల్ల మానవజన్మ వస్తుంది.

ఆరణ్యాన్, గ్రామ్యాన్ - మానవశరీరధారలు అవతరించటానికి అరణ్యాలలో జరిగిన సంఘటనలు, గ్రామాలలో జరిగిన సంఘటనలు.

సంకల్పం ద్వారా చాలామందికి సహాయం చేయవచ్చు.

మానవజన్మ లభించటానికి సంకల్పము, ప్రేమ, సేవతో కూడిన పనులు 100 అవ్వాలి అనుకుంటే అటువంటి అవకాశాలు కోల్పోతే మళ్ళా జంతుజన్మ వస్తుంది. కృష్ణుడు శిశుపాలుడికి 100 తప్పులు లెక్కపెట్టటంలో ఉద్దేశ్యం అది.

మహాకాల చక్ర భ్రమణంలో పదములే పదార్థములుగా మారతాయి.

ఇక్కడ ప్రతి గంట ఒక జన్మే. మరి ఇక్కడ మీకు పడే నెగెటివ్ మార్కులు కూడా గమనించుకోండి. ఇంకా టైమ్ కేవలం 2 నెలల 6 రోజులు మాత్రమే ఉంది. ప్రయత్నలోపం చేయకండి. ప్రయత్నం చేసినట్లు నటించినా లాభంలేదు.

కాలము ఒక చక్రీయగమనములో ఉన్నది. కాలమే ఆకాశము, అవకాశముగా మారుతుంది.

ప్రతీ పనిని పూజవలె చేయాలి. రాత్రి చేయగలిగే పనులన్నీ కృష్ణ యజుర్వేదము. పగలు చేయగలిగే పనులన్నీ శుక్ల యజుర్వేదము.

కాలచక్ర భ్రమణంలో ఒక సెకండులో ఏమి జరుగుతోందో, అదే మహా మహా మన్వంతరాలలో జరుగుచున్నది. ప్రతీ కణము పూర్ణమే, పరిపూర్ణమే.

మంత్రజపములోని చక్రీయ భ్రమణము. మంత్రపు చక్రభ్రమణములోనే దేవతా సాక్షాత్కారము.

మీరు కూడా మంత్రమే. మీదైన ఒక శబ్దము ఆకాశంలో ఉంటుంది. అది గురువు మంత్రదీక్షగా ఇస్తాడు. దాన్ని మీరు అర్థం చేసుకుని త్రవ్వండి. గురువు మీకు ఇచ్చిన శబ్దము ఇంకోకళ్ళకి ఉపయోగపడదు.

ఇదంతా జ్వాలాకూల్ మహర్షి వ్రాసిన "ఏ ట్రియటైజ్ ఆన్ కాస్మిక్ ఫైర్" నుంచే చెప్తున్నాను.

# గురువులతో ఋణానుబంధం

**25-10-99 ఉదయము**

మన శరీరంలో వున్న లక్ష్మీ గ్రంథి, స్పుటా గ్రంథి బంగారంతో యాక్టివేట్ అవుతుంది, మనలోని లక్ష్మి చైతన్యం అవుతుంది. దానికి ముందు మన శరీరములో ఉన్నటువంటి దేవతా శక్తుల్ని ధ్యానం చేయాలి. మీ సంకల్పాలు తక్షణం రూపుదాల్చటానికి అదే మార్గం.

నవ్యయుగ జీవిత విధానం, గురువుల యొక్క జీవిత విధానం.

ఎవ్విరి డె ఈజ్ పెర్మినెన్ట్. ఏ రోజుకి ఆ రోజు పెర్మినెన్టే. మీయొక్క బద్ధకానికి చేతగానితనానికి ముసుగు వేసుకోకండి. మంత్రాధిదేవతకు అనుకూల మయిన వాతావరణం కల్పించండి.

ఉదయం 6.30 కి, రాత్రి 11 గంటలకి మహర్షి చానెల్‌లో మహలక్ష్మి ధ్యానం వస్తుంది. అది ఫాలో అవ్వండి. సృష్టి నుండి లయం వరకు పరిపాలనా వ్యవస్థ మహాలక్ష్మి మంత్రంతో జరుగుతుంది.

నవ్యయుగ జీవిత విధానం, గురువుల జీవిత విధానం మధ్య కంప్లీట్ కంట్రోల్ వుండాలి. నవ్యయుగ జీవితవిధానం మీద కంప్లీట్ కంట్రోల్ ఉండాలి. నవ్యయుగ జీవిత విధానం మీద - మేగజైన్.

గురువుల జీవిత చరిత్రల నుండి మొట్టమొదట నేర్చుకోవలసిన విషయం రోగ నివారణ, ఆరోగ్య పరిరక్షణ. రోగము రాకూడదు. మనం తినే తిండిలో ఆ మార్పులు తీసుకురావాలి.

ప్రొద్దునే నాడి చూసి, ఆ రోజు ఏ తత్వము దెబ్బతిందో దానికి తగిన ఆహారము తీసుకురావాలి. ఇక్కడకు వచ్చిన వాళ్ళు ఆహారం ఖచ్చితంగా అలాగే తీసుకోండి.

నాడి చూడటం నేర్చుకోవాలి. నాడీ విధానము, రోగ విధానము నాడి పట్టుకుంటే మన జీవితవిధానం తెలిసిపోతుంది.

గురువుల చరిత్రలలో ఋణానుబంధం. ఋణానుబంధాలన్నీ దైవీ ప్రణాళిక వైపు తోస్తాయి. ఇది జరిగినన్నాళ్ళు మృత్యువుండదు. శరీరాల ట్రాన్స్‌ఫర్

జరగవచ్చు. పిల్లలు భార్య దైవీ ప్రణాళికవైపు తోయటానికి వచ్చే పరిస్థితులే.

గురువుల జీవితాలలో ఋణానుబంధం. షిర్డీసాయి మేకల సముదాయములోని గురుభాయిలను గుర్తించి 32 రూపాయలకి కొనటం.

32 ( 16+16)- ద్విజ పంక్తి ద్వయోజ్వాలా - 32 అక్షరాలు దైవీ చేతనత్వాన్ని లేపుతాయి.

మానవ శరీరం కూడ ఒక ట్రస్టే. మీ పన్లకి అవసరమైనది ఖచ్చితంగా వస్తుంది. అందరికీ కావాలి అనుకోవటం వసుధైక కుటుంబకమ్.

తాత్కాలిక కృతయుగం గురించి మనం మాట్లాడటం లేదు. సావర్ణిక మన్వంతరం గురించి మాట్లాడుతున్నాం.

గురువుల జీవిత చరిత్రలో ఈ 14 మన్వంతరాలు గురించి అవగాహన చేసుకుంటే సావర్ణిక మన్వంతరం ( 8వ మన్వంతరం ) తరవాత వచ్చే ఆ పై 6 మన్వంతరాలను ఇదే టెక్నిక్‌తో దాటేయవచ్చు.

ప్రస్తుతం ప్రకృతి మిమ్మల్ని డైరెక్ట్ చేస్తోంది. రేపు మీరు ప్రకృతిని డైరెక్ట్ చేస్తారు. గురుత్వాకర్షణ శక్తి కంటే కొంచెం పైకి వెళితే గురుత్వాకర్షణ శక్తిని దాటేస్తారు.

ఇది నాది అని స్వీకరించటం ఋణము. కాలప్రవాహంలో పడి కొట్టుకు పోవటం నేర్చుకోవాలి.

ఈ విషయాలతో ప్రతీ వారము మేగజైన్ పబ్లిష్ అవ్వాలి.

గురువుకు మీకు ఉన్న ఋణానుబంధము. క్లేశ, కర్మ, విపాకము.

విపాకం వల్ల గురువుతో లింక్ ఏర్పడుతుంది.

మొత్తము జీవితము ఋణానుబంధము.

పంచతత్వాలు మీద కమాండ్ రావాలి. రెండు నెలలు బాగా కష్టపడితే వచ్చేస్తుంది.

ఉన్న టైమ్ రెండు నెలలే. ఏ రోజు కేసెట్ ఆ రోజువెళ్ళాలి.

ఈ విషయాలు ఎంతమందికి అందజేయగలరో అంతమందికి అందజేయండి. మనకి తెలుసున్న ప్రతీవాళ్ళకి పంపించండి.

ఆ మానసిక దృష్టికోణం ఉన్నంతవరకు ఇటు రారు. మీరు ఎంతమందికి

పంపించగలిగితే అంతగా గురువులతో ఋణానుబంధం ఏర్పడుతుంది.

చెప్పినా మీరు చేయలేదు అంటే నెక్స్ట్ టైమ్ మీకు గురువు లభించడు.

యూ ఆర్ ప్లేయింగ్ విత్ ఫైర్. ఆ రోజు అది చేయకపోతే నెక్స్ట్ డే దానికి విలువ ఉండదు.

తక్షణమే చేయటం అనే అభ్యాసం వల్ల ఋణానుబంధాలు పోతాయి.

అడుక్కునే వాడు వచ్చాడు. ఆహారం వేశారు. ఆహారం పొందే ఋణము క్రియేట్ అవుతుంది. ఎన్నిసార్లు మీరు 'నో' అన్నారో అన్నిసార్లు గురువు 'నో' అంటాడు. అడుక్కునే వాళ్ళు వస్తే 'నో' అనవద్దు. పెట్టకపోతే మాట్లాకండి అంతే.

ఈ గురువుల పనుల కోసమే కమ్యూనికేషన్స్ డెవలప్ అయ్యాయి. వాటిని మనం ఉపయోగించుకోవట్లేదు.

ఏది వద్దు అంటానో అదే చేస్తారు. చెప్పింది చెప్పినట్టు చేసే శిష్యుడు ఇప్పటి వరకు దొరకలేదు. గురువుగారికి మీరు దగ్గరా అవలేదు, దూరమూ అవలేదు.

ప్రతీ వ్యక్తి గురువుని మిస్‌యూజ్ చేశాడు తప్ప, గురువుకి ఉపయోగపడలేదు. వివేకానందతో సహా. కాని వివేకానంద స్థాయి వేరు, మీ స్థాయి వేరు. ఆయనతో పోల్చుకోకండి.

నిత్యము ఆరోగ్యంగా ఉండాలన్నా ఈ పనులు చేయండి. ఋణాను బంధం తీర్చుకోవటానికి ట్రై చేస్తూ ఉంటే రోగనివారణ అదే జరుగుతుంది.

# గురుచరిత్రల అధ్యయనంతో ఏర్పరచుకోవలసిన

# నిత్యజీవితపు నియమావళి

**25.10.99 సాయంత్రం**

భారతీయ సంస్కృతి యొక్క పునర్జాగరణ

గురువులు ఎలా జీవించారో అలా జీవించటానికి కావలసిన నియమాలు, వాటి అనుసరణలో రెండు ఖచ్చిత నియమాలు తీసుకోవాలి.

1. సమాజం జీవించమన్నట్లుగా జీవింపకుండుట.

2. గురువుల వలె జీవించుట.

ఇక్కడకి నటించటానికి రాకండి. నిత్య జీవితంలోని తప్పులు ఏమిటంటే మనవి సంస్కారహీన జీవితాలు. ఎందుకు అంటే భారతీయ సంస్కృతి చెప్పే షోడశసంస్కారాలు మనం చేసుకోవట్లేదు.

ఉపనయన సంస్కారం చేసుకున్నవాళ్ళకి త్రికాల సంధ్యావందనం చేయటానికి ఇబ్బంది అవుతోంది. చేయలేనప్పుడు నటన వద్దు. ఆశ్రమములో ఇక్కడకు వచ్చిన 3,4 రోజులు సంస్కారవంతులుగా జీవించండి. ఉదయం 9 - మధ్యాహ్నం 3 గంటల లోపల మాధ్యాహ్నిక సంధ్యావందనం చేసుకోవచ్చు.

నియమాలు అమలు చేయనప్పుడు లక్ష్యాలు నెరవేరవు. మనల్ని చూసి కూడ ప్రజలు నవ్వే పరిస్థితి తెచ్చుకోకండి.

అలాగని ప్రజాభిప్రాయం మనకు ముఖ్యం కాదు. సత్యసాయి బాబాకి పిచ్చి పట్టిందనుకొని గుండు గీయించారు. తరవాత భగవాన్ సత్యసాయి బాబా. రామకృష్ణ పరమహంసని కూడా పగళా ఠాగూర్ అన్నారు. తరవాత భగవాన్ శ్రీరామకృష్ణ పరమహంస.

మీరు కరెక్ట్‌గా చేస్తున్నారా లేదా అనేదానికి ప్రూఫ్ ఏమిటంటే ప్రజలు మిమ్మల్ని పిచ్చివాళ్ళు అనాలి. కాని కరెక్ట్‌గా చేయకుండా పిచ్చివాళ్ళయితే గురువులు కారణం కాదు.

భావ సంవేదనల యొక్క శూన్యత!

ధ్యాన విధానం అనేది అది ఒక అద్భుత ప్రక్రియ. అరగంట సేపు కళ్ళు మూసుకు కూర్చోలేకపోతున్నారు. మీరు కళ్ళు తెరిస్తే మిగతా వాళ్ళు డిస్టర్బ్ అవుతారు. కళ్ళు మూసి తెరిచే లోపల సృష్టి లయం ఆరంభం జరుగుతాయి. కళ్ళు తెరవాలన్పిస్తే లేచి వెళ్ళిపోండి ధ్యానంలో ఉండదల్చుకున్న వాళ్ళు శ్రీమాతా శ్రీమహారాజ్ఞీ విన్పించే వరకు కళ్ళు తెరవకండి.

ప్రొద్దుట అరగంట, సాయంత్రం అరగంట ధ్యానం మీ జీవితాలను ఖచ్చితముగా మార్చివేస్తుంది. ఈ 2 నెలలు ధ్యానం చేయలేని వాళ్ళు మాకెందుకు?

ఖచ్చితంగా సెకండ్స్‌తో సహా సూర్యోదయం టైమ్‌కే ధ్యానం చేయాలి. ప్రొద్దుట, సాయంత్రం ఇలా కూర్చోగలిగిన వాళ్ళకే భవిష్యత్. సమర్థ సద్గురు స్పర్శ లభించిన వాళ్ళకే భవిష్యత్తు.

గురువుల యొక్క జీవితంలో ఏది జరిగినదో, అది మీ జీవితాలలో జరగటానికి పూర్తి సమర్పణ చేసుకోండి. తపస్సు చేయండి, సంపాదించుకోండి.

కళ్ళు మూసుకుని, గురువుల జీవితాలలో ఋణానుబంధాలు గమనించండి. ఋణానుబంధాలు తీరితే ప్రకృతిలో ఎవరూ ఉండరు. ఈ బంధాలపై వెంపర్లాట ఉన్నప్పుడు మీరు ఆధ్యాత్మికతకి పనికిరారు.

గురువుల జీవితాలకు అనుగుణంగా మీ జీవితాలను మీరు చేయగలుగుతే యోగులవుతారు.

ధ్యానం మొదలయిన తరువాత ధ్యానమండలిలోకి ప్రవేశించవద్దు. వచ్చే వాళ్ళకి మీరు ఈ కండిషన్ చెప్పాలి.

మాస్టర్స్ డిగ్రీ ఇన్ సోలార్ కాన్సియెస్‌నెస్ విద్యార్థులు 14 రోజులు మీరు కూడ క్లాసులు తీసుకోవాలి.

42 మంది మీరు గురువుల ద్వారా ఎన్నుకోబడ్డారు. మిగిలిన వాళ్ళు మీరు మీకు నచ్చిన గురువును ఎన్నుకోండి.

2 వారాలు మీ గురుచరిత్రను అధ్యయనం చేసి, మీరు ఎలా పాటించారు? మీకు వచ్చిన అవరోధాలు ఏమిటో చెప్పాలి.

మీ యొక్క సిన్సియారిటీ ఎంత అనేది ఇంపార్టెంట్. ఇంకోడి మీద

ఆధారపడిన పేరసైట్స్ మాకు అక్కర్లేదు. ఇది మనస్సులో చేసుకునేదేగా. ఆత్మవిద్య మిగతా విషయాలతో సంబంధించింది కాదు.

ప్రతీ గురువు రోగనివారణ ఎలా చేశాడు!

ప్రతిరోజు సమర్థ సద్గురు స్పర్శకి వెళ్ళగలిగితే రోగాలు ఉండకూడదు. ఉన్నా పనులకి అడ్డు తగలకూడదు.

సి.వి.వి - నమస్కారమ్స్. లాహిరీ మహాశయ - షట్చక్రాలపై ఓం కార ధ్యానం. సాయి - ప్రకృతికి సమర్పణ. ఏ గురువు చెప్పినా ఒకటే చెప్పాడు, సహ పూర్వేషామపి గురుః కాలేన అనవచ్ఛేదాత్.

మీ బాధల యొక్క పరాకాష్టకి కారణం గురువు స్పర్శ లభించలేదు. మీ కోరికలనే మూటలో గురువును కట్టేసి స్పర్శ రమ్మంటే రాదు. కోరికలను ప్రక్కన పెట్టి మౌనంగా ఉండండి. మౌనంగా ఉండాల్సింది ఆ అరగంటే.

ఇక్కడికి ఆ టైమ్‌కి రావటం అలవాటు చేసుకోండి. పరిపూర్ణమైనటువంటి శాంతి. మనస్సు, చిత్తాన్ని ఆపేయటానికి ట్రై చేయండి.

గురు చరిత్రల అధ్యయనంతో ఒక నియమావళి ఏర్పరచుకోండి. రకరకాల ప్రాబ్లెమ్స్‌లో నిత్య జీవితములో ధ్యానము చేసిన తరవాత గురువుల వలె జీవించండి. ఈ దారిలో వెళ్ళటానికి ఆపేవాళ్ళందరూ శత్రువులే. దారికి అడ్డు వచ్చే వాళ్ళని మానసికంగా వదిలేయండి. వాళ్ళని వదిలేయక్కర్లేదు.

ప్రేమ యొక్క ఇంకొక రూపమే ద్వేషము. మానసికమైన స్థితిని సవరించుకోండి.

ఫలానాచోటే గురువు ఉన్నంత వరకు మీకు దొరకడు. గురువుల్ని ఉక్కిరి బిక్కిరి చేయకండి. గురువు శరీరంలో ఉండడు. ఆ మౌనస్థితి అదీ గురువు.

వేము లేకపోతే మిల్లు నడున్తుందా అని కార్మికలు స్ట్రయిక్ చేస్తూవుంటారు. వాళ్ళని సీట్లో కూర్చోపెడితే రెండోరోజు ఫ్యాక్టరీ మూతపడుతుంది. ప్రొప్రయిటర్ మహల్లో - స్లమ్‌లో కార్మికులు ఉంటారు. ఒక వ్యక్తి ఆ ఫ్యాక్టరీని బాధ్యతగా తీసుకుంటాడు కాబట్టి కనీసం స్లమ్‌లో అయినా కార్మికులు అక్కడ ఉంటారు.

మన శరీర మహల్లో ఆ పరమే వ్యోమన్ లేకపోతే శరీరమే లేదు. 600 కోట్ల సెల్స్ మన శరీరంలో ఉంటాయి. 600 కోట్లు = శంఖము = మన శరీరము.

మన శరీరములోని సర్వవ్యాపకత్వ శక్తి 600 కోట్ల సెల్స్‌ని పాలిస్తుంది కాబట్టి విష్ణువు చేతిలో శంఖాన్ని చూపిస్తారు.

రెండు నిముషాలైనా ఆ మౌనాన్ని స్పృశిస్తే శరీరం మొత్తం మారుతుంది. స్పర్శ లేకుండా మీ జీవితాలు మారవు.

కోటీశ్వరులెప్పుడూ కోటీశ్వరులుగానే ఉంటారు. పేదవాళ్ళు ఎప్పుడూ పేదవాళ్ళలాగానే ఉండిపోతారు. దీనికి పెద్ద ఉదాహరణ ఏమిటంటే పాకిస్తాన్ నుంచి కట్టుబట్టలతో వచ్చిన కోటీశ్వరులందరూ తిరిగి మళ్ళా కోటీశ్వరులయిపోయారు.

లాటరీ టికెట్‌లో లక్షాధికారి అయి సుఖపడినవాడు ఉన్నాడా? చేతనత్వాన్ని పెంచుకోకుండా రకరకాల కోరికలు పెంచుకున్నా పునర్మూషికోభవ అవుతారు. ఎలుక నుండి పిల్లి, పిల్లి నుండి కుక్క, కుక్క నుండి మనిషి, మనిషి నుండి ముఖ్యమంత్రి - ధాన్యాగారం - మళ్ళా ఎలుక.

చేతనత్వములో తగినటువంటి మార్పు తెచ్చుకోకపోతే మీరున్న చోటే రైట్. మీరు ఎక్కడ ఉన్నారో అంతకంటే బెటర్‌ప్లేస్ ఉండదు. 90 పర్సెంట్ ప్రాబ్లెమ్స్ మీ మూర్ఖత్వమే. రొటీన్ డైలీ లైఫ్. అవే డైలాగులు. వెధవ టీవీ ప్రోగ్రామ్ అంటాం, ప్రతీరోజు చూస్తాం.

మన జీవితంలో మార్పులు కోరుకోవటం లేదు. తక్షణమే మార్చేసుకోగలిగేవి తక్షణమే మార్చేసుకోండి.

మౌనముగా ఉంటే ఏ గొడవలూ జరగవు. మాటల యొక్క ప్రయోగాన్ని తగ్గించుకోండి. విశ్లేషణ ద్వారా ఇంత వరకూ ఎవడూ బాగుపడలేదు. స్టాప్ అడ్వైజింగ్.

పిల్లల్ని ఈ చదువులు చదివించే మీరేదో వాళ్ళని ఉద్ధరిస్తున్నాం అనుకోకండి. పదే పదే మీరిచ్చే సలహాలు పాటించాక కూడ కొంతమంది బాగు పడటం చాలా ఆశ్చర్యం అంటాడు జ్వాలాకూల్ మహర్షి. ఎవడు ఏది అవ్వాలో అదే అవుతాడు. నువు తినే అన్నం మెతుకు మీద కూడ నీ పారు ఉండాలి.

పిల్లలకి భగవంతుడి మీద ప్రేమ పెంచండి. ఈ చదువులు చదివించి వాళ్ళని అడుక్కునే వాళ్ళుగా తయారుచేస్తున్నారు. అడుక్కునే వాడికి అడిగే హక్కు ఉండదు. 50 యేళ్ళు గడిచినా అవే విద్యాలయాలు ఉన్నాయి. అరవిందో,

భరద్వాజ ఈ కలెక్టర్ మాకు వద్దు అన్నారు. మీరు చదివే చదువులు ఎవరికీ పనికిరావు. మరింత విషవలయంలోకి తోస్తాయంతే.

మీ కాళ్ళ మీద మీరు నుంచోండి. ఈ యోగవిద్య మీ కాళ్ళ మీద మిమ్మల్ని నుంచొనేలాగ చేస్తుంది.

ఋణానుబంధం ఎలా ఉంటే అలాంటి చదువులు చదువుతారు. బి.ఏ. డిగ్రీ ఉన్నంత మాత్రాన తెలివితేటలు ఉన్నాయనుకోవద్దు. బియ్యే చదివి గ్యాస్ స్టౌవ్ వెలిగించటంరాని అమ్మాయిలు నాకు తెలుసు. ఎందుకు అలాంటి చదువులు?

వాళ్ళని టీవీ చూడొద్దు, చదువుకోండి అని మీరు టీవీ చూస్తూ కూర్చుంటారు. వాళ్ళు చూడకుండా ఎలాఉంటారు? జీన్స్ జీన్సేగా! అందుకే నేను మొత్తం టీవీని ఎత్తిపారేయండి అని చెప్తాను. పిల్లల్ని చదివించటానికి అనవసరమైన శ్రమను తగ్గించుకోండి.

ప్రతీ వాళ్ళ జీవితంలోనూ ఇబ్బందికర పరిస్థితులు ఉంటాయి. చాలామంది గురువులు పరమ నరకాన్ని అనుభవించారు. చాలామంది భక్తుల జీవితాల్లో నరకాలు ఉన్నాయి. అరవిందో, రామకృష్ణ పరమహంస, వివేకానంద ... అందరి జీవితాల్లోనూ ఇబ్బంధికర పరిస్థితులు ఉన్నాయి. మీ జీవితాలు కూడ కుతకుతలాడాల్సిందే. యోగవిద్య అంత సులభంగా రాదు.

సంబంధ బాంధవ్యాలలో మీ కోరికను ఏ సంబంధము మీద ఆరోపించకండి. కాని చెప్పండి. పిల్లల్ని పట్టించుకోవద్దు అనటం లేదు. మీరు ప్రయత్నించకపోవటం తప్పు. ఆచరించలేదని కోపగించకండి. మీకు తెలిసినంతలో చెప్తూవుండండి. వాళ్ళ దగ్గర్నుంచి ఏమీ ఆశించకండి. ఉన్నదేదో ఇవ్వండి.

పిల్లలు మిమ్మల్ని చంపుకు తింటానికే పుట్టారు. ఋణానుబంధమే బంధం.

ఉదయం 6.30కి, రాత్రి 11.00లకి మహర్షి ఛానెల్‌లో లక్ష్మీ ఉపాసన చూపిస్తున్నారు. అది తప్పకుండా చూడండి. అది శరీరంలో సమృద్ధిని జాగృతం చేస్తుంది.

# గురువుల జీవితాలలో అడుగడుగునా తొణికిసలాడే

# సంకల్పము - ప్రేమ (ప్రజ్ఞ) - సేవ

**26.10.99 ఉదయం**

జీవిత విధానం రెండు రకాలుగా విభజింపబడి ఉంటుంది.

1. మన ప్రయత్నాలు, సాధనలు, కష్టాలు, అర్జించిన ధనము వల్ల మన సుఖ దుఃఖాలు ఆధారపడి ఉంటాయనేది ఈనాటి భావన.

2. దీనికి పరిపూర్ణ విపరీతదిశలో భారతీయ ఆధ్యాత్మిక జీవితం జరుగుతుంది. శీర్షాసనమే. కొంతమంది గురువులు బావిలో తలక్రిందులుగా వ్రేలాడే సాధనలు చేయటంలోని ఉద్దేశ్యం అది.

ఈ తల్లక్రిందులుగా వ్రేలాడే విధానం అర్థం అవ్వాలి అంటే వాళ్ళ యొక్క సర్వదేవతా స్వరూపం అర్థం అవ్వాలి.

సేవ, ప్రేమ, సంకల్పం మానవశరీరం పొందటానికి చాలా ఇంపార్టెంట్. సంకల్పము నవ్యమైనదై, ప్రేమతో కూడి, సేవాభావంతో ఉన్నప్పుడే మానవజీవితానికి పరిపూర్ణత ఏర్పడుతుంది. ప్రేమ - జ్ఞానము. జ్ఞాన సముపార్జన జరగకుండా ప్రేమ ఉంది అనుకోవటం చాలా తప్పు.

సేవ, ప్రేమ, సంకల్పం - వీటి యొక్క సమత్వాన్ని ప్రతి రోజు మన జీవితంలో తెచ్చుకొవాలి. దీనికే పూజ్య గురుదేవులు పండిత శ్రీ రామశర్మ ఆచార్య ఆత్మబోధ, తత్వబోధ అనే విధానాలను అందించారు.

వ్యాధి ఎప్పుడూ బేలన్స్ తప్పటం వలన వస్తుంది.

ప్రేమకి, భక్తికి సంబంధించిన లింక్ తెలియకపోవటం వల్లనే స్వాధ్యాయం చేయట్లేదు. భగవంతుడ్ని ప్రేమిస్తూ, భగవంతుడి కళ్యాణగుణం ఒక్కటీ తెలియకపోవటం శోచనీయం.

ఎక్కడ ప్రేమ ఉంటుందో, అక్కడ సేవ ఉంటుంది.

తన దగ్గరకి కురుపులతో వచ్చిన రోగికి నివారణగా మెహర్‌బాబా త్రుప్పుపట్టిన ఇనుప టాయ్‌లెట్స్ క్లీన్ చేసే బ్రష్‌తో గీకమనటంలోని అంతరార్థం.

పూజ్య గురుదేవులు గాంధీగారి ఆశ్రమములో మొట్టమొదట చేసిన పని టాయ్‌లెట్స్ క్లీన్ చేయటం. ప్రేమ ఉన్న తల్లి మొట్టమొదట టాయ్‌లెట్స్ కడుగుతుంది.

మొట్టమొదట మీరు ఉన్నచోటును క్లీన్ చేయండి.

సేవాభావము, సంకల్పము, సేవ - గురువుల చరిత్రలలో రోగనివారణలో ఈ మూడే కన్పిస్తాయి. ఋణానుబంధంలో ఈ మూడే కన్పిస్తాయి. సర్వదేవతా స్వరూపంలో ఈ మూడే కన్పిస్తాయి.

బ్రహ్మకి కూడ ఆయనే గురువు. విష్ణువుకి కూడ ఆయనే గురువు.

మహేశ్వరుడుకి కూడ ఆయనే గురువు. దేవతలకి కూడ ఆయనే గురువు.

ధ్యానస్థితికి మీరు రాకపోతే ఇవన్నీ కబుర్లే. స్పర్శ రాదు. ప్రొద్దున, సాయంత్రం ధ్యానం చేస్తే చాలు, అది మిమ్మల్ని ఆ సర్వదేవతా స్వరూపం దగ్గరకి తీసుకెళ్తుంది.

బ్రహ్మ - సంకల్పము. పని పూర్తియ్యేంత వరకు చేయటం - పరిపూర్ణమైన ఊహ.

గురువుల యొక్క సకల దేవతా స్వరూపము.

ఆ మౌనములో సంకల్పశక్తి, ఇచ్ఛాశక్తి ఉంది. ఆ మౌనములో జ్ఞానశక్తి ఉంది. ఆ మౌనములో క్రియాశక్తి ఉంది. ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తుల సంబంధం.

జ్ఞానశక్తి వల్ల మానవ శరీరం యొక్క ఉపయోగం పెరుగుతుంది.

శరీరమే ఋక్, యజుర్, సామ, అధర్వణ వేదం అని తెలియట్లేదు.

వేద సంస్కృతి పునర్జాగరణ - ఎప్పుడెప్పుడు (కోరికల) సముద్రంలో భూమి (శరీరం) మునిగిపోతుందో అప్పుడప్పుడు దాన్ని యజ్ఞవరాహస్వామి లేపుతాడు.

వరాహము మంచిరోజు, సౌభాగ్య సూర్యోదయము.

సకల దేవతా స్వరూపము మహర్షి ఛానెల్‌లో చూపించే 9 దేవతా మూర్తులలో వచ్చేస్తాయి.

మహాకాల చక్రవర్తి యంత్రము అన్నా, సకల దేవతా స్వరూపము అన్నా, గురువు స్వరూపం అన్నా ఒక్కటే.

మనము కూడా సకల దేవతా స్వరూపులమే. గురువు దగ్గరకి వెళ్ళి అవి బయటకి తీసుకోవాలి. గురువు యొక్క ఇచ్ఛ, జ్ఞాన, క్రియల్ని కాపీ కొట్టాలి.

మన శరీరంలో శక్తిని జాగృతం చేసే 21 బిందువులు ఉన్నాయి. మూలాధారం వద్ద పృథ్వీ దేవత బిందువు, స్వాధిష్ఠానం దగ్గర వరుణ దేవత బిందువు, మణిపూరకం దగ్గర అగ్ని దేవత బిందువు మొదలైనవి.

ప్రకృతిలో ఏ దేవతాశక్తి అనుగ్రహం పొందాలన్నా ఈ మూడు ఇచ్ఛ, క్రియ, జ్ఞానశక్తుల బిందువుల్ని ఉపయోగించుకోవాలి. మీ జీవితంలో వచ్చిన కష్టాలు, ఇబ్బందులు గురువు మీకు ఇచ్చిన రత్నాలేమో చూసుకొండి.

భారతీయ ఆధ్యాత్మికత అంటే గురుచరిత్రే, అంధకారాన్ని పొగొట్టే చరిత్రే. అది ఒక శరీరధారి చరిత్ర కాదు.

గురువులు, గోస్వాముల జీవితవిధానాలను మీరు ఫాలో అవగలుగుతే, వాళ్ళ కంటే మీరు ఒక అడుగు ముందుకు వేస్తారు. అరవిందో ఋషుల కంటే ఆ విధంగానే ఒక అడుగు ముందుకు వేయగలిగాడు.

వేద సంస్కృతి పునర్జాగరణ అంటే జ్ఞానము పెరగటం. జ్ఞానము ఉంటే క్రియాశక్తి ఆటోమాటిక్‌గా వచ్చేస్తుంది.

ఇది వరకు వేల సంవత్సరాల పాటు చేయాల్సిన తపశ్చర్యకు ప్రతిగా ఈనాడు ఋషులిచ్చిన ఆధునిక తపశ్చర్యే సూర్యోదయ - సూర్యాస్తమయ ధ్యానం.

సూర్యోదయ, సూర్యోస్తమయ కాలాల్లో ఆ మౌనాన్ని దున్నితేనే ఫలితాలు వస్తాయి. అప్పుడు కరెక్ట్‌గా నాటుకోవటానికే ఈ లెక్చర్ అంతా.

ఆంధ్రదేశంలోనే 300 మంది యోగులు ఉన్నా, వాళ్ళు ఆ స్థితికి ఎలా చేరుకున్నారో తెలుసుకునే వైజ్ఞానిక పంథాలేదు. ఇప్పుడు మనం ఆ అద్భుతమైన పరమే వ్యోమన్ శక్తిని సైంటిఫిక్‌గా నేర్చుకుంటున్నాం. అందుకే దీన్ని వైజ్ఞానిక ఆధ్యాత్మికత అంటున్నాం.

కొంచెం ఆ త్యాగశీలతను అర్థం చేసుకోండి. నమ్మిన వాళ్ళు, అర్థం చేసుకున్న వాళ్ళు ఈ రెండు నెలలు సర్వస్వం సమర్పణ చేయండి.

గోరింటాకు పెట్టేవాడి చేయి, మిగతావాళ్ళ చేయికంటే బాగా పండుతుంది. నేను చాలా విషయాలు నాటుతూ వెళ్ళిపోతున్నాను. మీరు మిస్ అవుతున్నారు చాలా చాలా.

## గురువుల జీవిత విధానాలను

# సమాజానికి అందించవలసిన బాధ్యత

26.10.99 సాయంత్రం

ఈ 2 నెలల 4 రోజులలో భారతీయ ఆధ్యాత్మికత, గురుపరంపర, బ్రహ్మ విద్య కంటిన్యుటీ, వేదముల పునర్జాగరణ, డివైన్ ప్లాన్, మానవజాతి పరిణామక్రమం మొదలైన విషయాలు మొత్తం పూర్తి చేసెయ్యాలి.

ఈ డిశంబరు 99 లోపల ఏమి పూర్తి చేస్తామో, అది రాబోయే 3000 సంవత్సరాల వరకు భారతీయ విశ్వ విద్యాలయాల్లో బోధింపబడుతుంది.

ఇది మనం అనుకున్నట్లు విస్తరించాలి అంటే ఇక్కడున్న వ్యక్తుల మీద విశేషమైన బాధ్యత ఉంది. మీరు సవ్యంగా చేయలేకపోతే 3 వేల సంవత్సరాలలో పూర్తి కావలసిన ఈ ప్రణాళిక 3 కోట్ల సంవత్సరాలకో, 3 మన్వంతరాలకో వెళ్ళిపోతుంది.

మీరు అత్యంత జాగరూకతతో చెయ్యాల్సింది ఏమిటంటే చెప్పిన విషయాలు 12 గంటల లోపల ప్రింటింగ్‌కి రెడీ అయిపోవాలి.

3 మన్వంతరాల వరకు సాగదీసే ఈ విద్య 2 నెలల్లో వచ్చేస్తుందని ఏ గురువు అనుకోడు. కాని సినిమా మీద ఉన్న ప్రేమ దీని మీద ఉందా, లేదా అది ఇంపార్టెంట్.

ఇప్పుడు చెప్పే విద్యని మాస్టర్స్ డిగ్రీ ఇన్ సోలార్ కాన్సియెస్ నెస్‌గా మారుస్తున్నాను. వీటి యొక్క ప్రాక్టికల్స్ ఎలా ఉన్నా, కనీసం సైద్ధాంతికమైన అవగాహనని ఈ రెండు నెలల్లో మీనుండి ఆశిస్తున్నాను.

రాబోయే సావర్ణిక మన్వంతరానికి మనువు అయిన సురధుడు 2వ మన్వంతరములో మనువుగా ఉన్నాడు. మరల 14 మన్వంతరాలు పూర్తవ్వక్కర్లేకుండా అతడు 8వ మన్వంతరానికి మనువు కాబోతున్నాడు. అంటే 14 మన్వంతరాలను 4 మన్వంతరాలుగా మార్చేసుకున్నాడు. దుర్గా సప్తశతిని చదివి ఏవిధంగా సురధుడు మేధసుడి అనుగ్రహంతో ఆ స్టెప్స్ వేశాడో అవగాహన తెచ్చుకోవాలి.

సి.వి.వి ఇది చెప్పాడు, సి.వి.వి. కి మిగతా గురువులకి తేడా; సత్యసాయికి మిగతా గురువులకి తేడా ఈ విధమైన అవగాహన మీరు తెచ్చుకోగలుగుతే చాలు.

వారం వారం ఈ విషయాలను కనీసం 2000 మందికి అందజేయాలి.

గురు చరిత్ర కి 'ద్వి సహస్రి' అని పేరు. అందుచేత 2000 కి ఇంపార్టెన్స్.

ఈ పనులు చేయటానికి సమర్థ సద్గురు స్పర్శ ధ్యాన విధానాన్ని అయుధంగా ఉపయోగించుకోండి.

పరీక్ష ఉదయం 6 గంటలకి అంటే కాలేజీలోని ప్రతీ స్టూడెంట్ వస్తాడు. మీరు ఇక్కడకి రాలేకపోతున్నారు అంటే ఇది మీరు పరీక్ష అనుకోవట్లేదు. ప్రేరణ, స్ఫూర్తి మీలోంచి రావాలి.

ప్రతి పదము పదార్థముగా మారటంలో 14 స్థాయిలు ఉంటాయి. అవే 14 మన్వంతరాలు, 14 తిథులు.

సూర్యుడికి చంద్రుడికి మధ్య ఉన్న ఒక్కొక్క కోణము ఒక్కొక్క మన్వంతరము. ఈ అవగాహన అందరికీ రావాలి.

సూర్యుడు, చంద్రుడు మధ్య ఉన్నటువంటి కోణములే సృష్టికి కారణము. 14 కోణాలు (14 తిథులు) 14 మన్వంతరాలు- పూర్ణిమ రోజు సృష్టి పరిపూర్ణముగా ఉంటే, అమావాస్య రోజున లయస్థితిలో ఉంటుంది.

14 సృష్టి యొక్క తలాలను అర్థం చేసుకోగలిగే మానవ జాతి అతి త్వరలో రానున్నది.

మీ చదువుల యొక్క సత్తా ఏమిటంటే ఉద్యోగం రాకపోతే మీకు బాబా సమాధే గతి. మీ బిజినెస్ సరిగ్గా నడవకపోతే "జై గురుదేవే" గతి. భౌతిక జగత్తులో దద్దమ్మలులాంటి గురువుల సమాధులు దగ్గరికి పరిగెడుతున్నారు. మరి ఎందుకీ పనికిరాని ఉద్యోగాలు, చదువుల కోసం వెంపర్లాట?

ఆ విద్య మీకు అక్కర్లేదు కనుక యోగులు మన మధ్యే ఉన్నా పట్టించుకోవట్లేదు.

మన్వంతరాల చరిత్ర గలిగిన భారతీయులు 2000 సంవత్సరాలు చరిత్ర ఉన్న వాళ్ళమీద ఆధారపడే దద్దమ్మ జీవితాలు జీవిస్తున్నారు. ఆ భారతీయుల్ని ఏమని తిట్టాలి? ఈ 2000 కి అటో ఇటో తేలిపోతుంది.

ఇంత తీవ్రమైన భాషతో 2000 మందికి ఈ సందేశం వెళ్ళాలి. మీలో ఎవరికైనా దమ్ముంటే, కాస్తయినా చేతనత్వం ఉంటే గురువులు మీద భయమో, భక్తో ఉంటే ఈ విషయాలు ఇంగ్లీషులో కూడ వెళ్ళాలి.

గురువుల రోగ నివారణా శక్తిని తక్కువ అంచనా వేయకండి. గురుపరంపర నయము చేయలేని రోగము లేదు.

రోగ రహితమైన సమాజం కావాలి. స్వాస్థ్య పరిరక్షణ

గురువుల చరిత్రల నుండి అవగాహన చేసుకోవలసిన రెండవ విషయం ఋణానుబంధం. వాళ్ళతో ఋణాను బంధం లేని వ్యక్తి ఎంత గొప్పవాడయినా వాడిని గురువులు స్వీకరించరు.

ఏ ఋణాను బంధాన్ని ఎంత వరకు కొనసాగించవచ్చు అనే విషయాల్ని జ్యోతిశాస్త్రం నుంచి నేర్చుకోవచ్చు.

గురు చేతనత్వంలో ఉంటే ఋణాను బంధాన్ని దాటించగలవు.

గురువులతో ఋణానుబంధాన్ని పెంచుకోండి. మీ నుండి ఏదో ఒకటి అడుక్కుని తింటే తప్ప మీతో గురువుకి ఋణానుబంధం ఏర్పడదు.

ఈ విషయాన్ని 10 వేల మందికి చెప్పండి. గురువుతో ఋణానుబంధం పెంచుకోవటానికి ఇంతకంటే మంచి అవకాశం రాదు.

చేతితో వ్రాసి బెనారస్ యూనివర్సిటీలో క్వెస్ట్ అనే పత్రికను 300 కాపీలు పంచేవాడ్ని.

ఋణానుబంధం లేకపోతే గురువు మీ ప్రక్కనే ఉన్నా ఏల ఏమీ చేయలేడు. తెల్లబోయి చూస్తాడంతే.

మీరు చాలా చాలా కోల్పోతున్నారు. అలాగని నేనేం బాధపడిపోవట్లేదు. నన్నేం ఓదార్చకండి.

మీకు సత్తా ఉంటే గురువుకి చిన్న హెల్ప్ చేసి చూడండి. దాన్ని ఆయన ఎంతగా మల్టిప్లై చేస్తాడో చూడండి.

ఈ రెండు నెలలు ఎన్ని రకాలుగా నాటుకోగలరో చూడండి.

గురువులు అనుకున్న సంఖ్యలో మానవులు మారకపోతే ఈనాడున్న మొత్తం సైన్స్ ఎగిరిపోతుంది. అమెరికాలో రెండు భూకంపాలు వచ్చి అక్కడున్న

సైంటిస్ట్‌లు ఎగిరిపోతే చాలు, అందరూ తెల్లమొహాలు వేయాల్సిందే. కాని అలాంటి పరిస్థితి రాదు అని గురుదేవులు గ్యారంటీ. కాని ఆ 21వ శతాబ్ధి ఉజ్వల భవిష్యత్తులో మీకు ప్రవేశం ఉందా లేదా అన్నది చూసుకోండి.

పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్ స్టడీ మెటీరియల్ దీన్ని పంపించండి. ఎగ్జామ్ డిశంబర్‌లో ఉంటుంది. సంక్రాంతికి ఓ 75 పేజీలతో ప్రోజెక్ట్ రిపోర్ట్ రెడీ చేయాలి.

ముక్తి అనేది ప్రపంచ చరిత్రలోనే లేదు. లయం అవుతాడు అంతే. ముక్తి అనే భ్రమని దూరం చేసుకోండి.

ప్రొద్దుట, సాయంత్రం ధ్యానంలో మీకు లభించే శక్తి, అది మీ తాతగారి తాగగారి సొమ్ము. హాయిగా తినండి. విశ్వానికి అందించంది

మౌనములోంచి వచ్చిన శబ్దము యొక్క శక్తిని అర్థం చేసుకోండి. 'నేను' అనే అహంకారాన్ని వదులుకుని మాట్లాడితే అది గురువులకి చెందుతుంది.

గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య మొదటి హిమాలయ యాత్ర అహంకార రహిత స్థితిని సాధించే విధానం.

నువు శూన్యం అయిపనిచేస్తే గురువే మీ దగ్గరికి వస్తాడు. కాని శూన్యం అయి పని చేయాలి.

గురువుని అడగటం ఆపేయండి. అలసిపోయి పడిపోయేంత వరకు పనిచేయండి.

మీరు లేని స్థితి తెచ్చుకుని మీరు జీవించాలి. గురువుల యొక్క చరిత్రలో మహాశూన్యం.

ఏం చేసినా ఆ ధ్యానం చేయాల్సిందే. చేశాక పనిచేయాల్సిందే.

# గురుచరిత్రల నుండి అవగాహన చేసుకోవలసిన

# పరిపూర్ణ జీవిత విధానము

**27.10.99 ఉదయం**

మానవ జీవితము యొక్క జీవించే విధానాలలో 2 అతి స్పష్టమైన విధానాలు ఉన్నాయి.

1. ఎందుకు పుట్టామో, ఎందుకు అదే కుటుంబములో పుట్టామో ఎందుకు కొన్ని పనులు చేస్తే అడ్డంకులు వస్తున్నాయో, ఎందుకు కొన్ని పనులు చేస్తే పనులు సులభంగా జరుగుతున్నాయో తెలియని పరిపూర్ణమైన అజ్ఞాన జీవితము.

ఈ నాటి వైజ్ఞానికులది కూడ అజ్ఞాన జీవితమే. ఎందుకంటే ప్రకృతిలో కొన్ని శక్తులు అన్నీ కాదు, కొన్ని మాత్రమే ఎలా పనిచేస్తాయో తెలుసుకొని, అవి అలాగే ఎందుకు పనిచేస్తాయో తెలియదు.

2. జీవితం, పరిపూర్ణమైన జ్ఞానంతో జీవించటం. జంతువుల గురించి, దోమల గురించి, దేవతల గురించి, విష్ణువు గురించి సమస్తము గురించి పరిపూర్ణ అవగాహనతో జీవించటం.

ఈ రెండు జీవిత విధానాలలో ఒకదాంట్లో ఖండింపబడిన జ్ఞానం ఉంటే, రెండవ దాంట్లో అఖండమైన జ్ఞానం ఉంటుంది.

ఖండింపబడిన జ్ఞానాన్ని విజ్ఞానం అనుకుంటున్నామే, అదే పరమ మూర్ఖత్వం. స్పెషలైజేషన్ అంటే చాలా తక్కువ గురించి ఎక్కువ తెలుసుకోవటం. కేవలం ఆ పర్టిక్యులర్ ఫీల్డ్‌లో మాత్రమే జ్ఞానం ఉంటుంది.

వైద్యంలో స్పెషలిస్ట్ వచ్చాడు, మానవుడు చావుకి అంత దగ్గరయ్యాడు. రోగం తగ్గదు. పరిపూర్ణమైన జ్ఞానం లేకుండా రోగం ఎలా తగ్గుతుంది?

అఖండ మండలాకారం- అఖండమైన జ్ఞానం వస్తే వాళ్ళందరికంటే వాడు ఎలా గొప్పవాడో తెలుస్తోందిగా

పనికిరాని చదువులు చదివించి పిల్లల్ని గంగలో దింపుతున్నారు. ఉద్యోగం వచ్చినా అడుక్కుతింటమేగా!

ఎక్కడో మధ్యప్రదేశ్‌లో జర్మన్ కిలాబరేషన్‌తో నడిచే ఫ్యాక్టరీలోని మెషీన్ ఎందుకు పనిచేయట్లేదో, ఇక్కడే గుంటూరులో కావిడీ మోసుకునే రంగన్నబాబు గారికి ఎలా తెలిసింది? సర్వజ్ఞత్వము యొక్క విశాలత్వము

పరిపూర్ణ జ్ఞానాన్ని తెలిపేదే భారతీయ జీవిత విధానము.

టోటాలిటీ (పరిపూర్ణత) మీద ఆధారపడినది అయుర్వేదము. అయుర్వేదంలో వ్యాధికి మందు వేయం. రోగికి మందు వేస్తాం. ఆ తేడా తెలియనంత వరకు అయుర్వేదం గంగలో దిగుతుంది.

ఏ రోగము మానవీయ చేతనత్వములో ఎక్కడ దెబ్బ కొడుతోందో తెలిపేది హోమియోపతి.

హోమియో పతిలో సిరా- రజోగుణం, దురద. ఈనాడున్న చాలా పెద్ద దురద ఏమిటంటే డబ్బు కావలసినంత ఉన్నాకూడా, ఇంకా కావాలి అనే దురద.

సిఫిలిస్ -తమోగుణం. శరీరంలో చీము ఏర్పడటం మానవ శరీరంలో చనిపోయిన తెల్ల కణాలే చీము. ఈ లక్షణం జడత్వానికి సంబంధించినది.

సైకోసిస్ -సత్వగుణము- వులిపిరి కాయలు- ఇవి పెద్దగా ఇబ్బంది పెట్టవు కాని, ఒక్కొక్కసారి ఇవి ప్రమాదకరమైన వ్యాధికి దారి తీస్తాయి.

హోమియోపతి నేర్చుకోండి. మనిషి నడిచి వస్తూ ఉంటే వాడి గుణ గణాలు తెలిసిపోతాయి.

మనిషి రూపురేఖలు చూసి వాడి గుణ గణాలు తెలిపేది సాముద్రిక శాస్త్రం, చెయ్యి చూడటం ద్వారా, కన్ను చూడటం ద్వారా కూడ చెప్పవచ్చు.

చాలా మంది డాక్టర్లు కన్ను చూస్తారు. కాని ఏం చూడాలో తెలియదు. ఎంతమంది డాక్టర్లకి స్టెతస్కోపుతో 5 శబ్దాలు వినాలి అని తెలుసు? 2 శబ్దాలు మామూలుగానే తెలుస్తాయి. మిగతా 3 శబ్దాలు వినటానికే స్టెతస్కోపు.

2 3-5, పంచమి యొక్క ఇంపార్టెన్స్. అంచేతే పూజ్య గురుదేవులు శ్రీరామశర్మ ఆచార్య తను ఎప్పుడు పుట్టినా తన పుట్టిన రోజును వసంత పంచమిగా మార్చుకున్నారు.

తిథి మండల పూజిత. ఆ రోజు ఆ తిథి, దృష్టికోణంతో బ్రతకటమే భారతీయ జీవిత విధానము. ఆ జీవిత విధానాన్ని మీరు చూపించగలిగితే అందరూ మీ కాళ్ళ మీద పడతారు. అప్పటి వరకు మీరు పిచ్చివాళ్ళే.

వెంకయ్య స్వామిని, సత్యసాయిని, రామకృష్ణ పరమహంసని, వివేకానందని అందర్నీ మొదట్లో పిచ్చివాళ్ళు అన్నారు. వివేకానంద భారత దేశంలో 8 సంవత్సరాలు తిరిగాడు. ఎవడు పట్టించుకున్నాడు? అమెరికాలో చప్పట్లు కొట్టారు. అప్పుడు మనమూ కొట్టాం.

బానిసత్వం యొక్క పరాకాష్ట! విదేశీయులు గౌరవిస్తే కాని మనం గౌరవించం.

అందరూ అమెరికా వెళ్ళిపోదామనే. ఇండియాలో ఉందాం అనే భావనే రావట్లేదు. తిథి, యాంగిల్, దృష్టికోణం.

యోగులు అనుకూల వాతావరణం ఉండకపోతే ఉండలేరు.

తగినట్టుగా పరిసరాలు ఉండేటట్టు చేసుకోవటమే వాస్తు.

పరిసరాలు గురించి జ్ఞానం ఉంటే వాస్తు జ్ఞానం సహజంగా వస్తుంది. వాస్తు జ్ఞానం ఎప్పుడు ఉపయోగపడుతుంది అంటే మీరు చేయవలసిన పని మీకు తెలుస్తే.

కేన్సర్‌కి కారణం పంచదార అని సత్యసాయిబాబా చెప్తారు. మరి కేన్సర్ రాకుండా చేయాలంటే పంచదారని బేన్ చేయాలి.

సిగరెట్లనే బేన్ చేయలేరు, ఇది చేయగలరా?

భారతీయ జీవిత విధానం కష్టం అన్పిస్తోంది అంటే మనం విదేశీయులమే.

విదేశీయుల పాలనలో కూడ భారతీయ యోగులు వాళ్ళ జీవిత విధానాన్ని మార్చుకోలేదు.

మనకి స్వాతంత్ర్యం వచ్చేంత వరకు జరిగినదంతా యోగుల సాహసమే. కమలము, చపాతి గుర్తుతో భారతజాతిని లేపింది సన్యాసులే.

భారతదేశానికి స్వాతంత్ర్యం కోసం ప్రయత్నించింది యోగులే.

యుద్ధము చేయకుండా రాజ్యము సంపాదించుట- అయోధ్య రామరాజ్యానికి బేసిస్.

యుద్ధం చేయమని చెప్పట్లేదు. మీరు విశ్వవించిన సిద్ధాంతాన్ని ఆచరించండి. కాని మన చేతలు ఈ జీవితవిధానం వద్దు అనే చెప్తున్నాయి.

భారతదేశంలో ఉంటూ విదేశీయుల్లా బ్రతుకుతున్నాం. దానికి ముద్దు పేరు సెక్యులర్. ఆ యోగులు ఎంత బాధపడుతూ ఉంటారో?

ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లో సరస్వతి మాట ఎత్తకపోతే చదువు ఎలా వస్తుంది? మీలో ఉద్రేకం ఉంటే వద్దు అన్నవాడ్ని కాల్చిపారేసేవారు.

నీ శరీరము కూడ వేదములే. నీ జీవితాన్ని గురించి సవ్యమైన జ్ఞానం రావాలి అంటే వేద విజ్ఞానం తెలియాలి.

హిందీ సినిమాలు చూస్తున్నారు, మహర్షి ఛానల్ చూడలేరు. ప్రతీరోజు ప్రొద్దుట, ఒక గంట, సాయంత్రం ఒక గంట మహర్షి ఛానల్ చూడండి. ఇంపార్టెంట్ ప్రోగ్రామ్స్ రికార్డ్ చేయండి.

అఖండమైన జ్ఞానంలోకి ప్రవేశించటానికి ఒకే ఒక ద్వారం సమర్థ సద్గురు స్పర్శ ధ్యానం.

ఆ మౌనంలోకి వెళ్ళి వాస్తు, జ్యోతిషం, హోమియోపతి, అనాటమీ నేర్చుకోవటం ద్వారా సాధిద్దాం.

ఓం

# గురువుల చేతనత్వములో మాస్టర్స్ డిగ్రీ

## MASTER'S DEGREE IN MASTERS CONSCIOUSNESS

**27.10.99 సాయంత్రం**

భారతీయ ఆధ్యాత్మికత యొక్క సప్త సప్తమైన (7, 7) విద్యను అర్థం చేసుకోవటానికి ప్రయత్నం చేస్తున్నాం.

ఈ అర్థం చేసుకోవటానికి ప్రయత్నించటంలో ఏదైనా ఒక విషయాన్ని అధ్యయనం చేసి అర్థం చేసుకోగలిగే చివరి మెట్టు అయిన పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుని చదువుకుంటున్నాం.

మాస్టర్స్ డిగ్రీ ఉంటే ఆ ఫీల్డ్‌కి సంబంధించిన ఏ విషయాన్ని అయినా చదివి అర్థం చేసుకోవటంకాని, రీసెర్చ్ చేయటంకాని చేయగలుగుతాం.

డిశంబరు చివరివారంలో జరిగే ఎగ్జామ్స్‌తో మీరు ఆ గురు చేతనత్వాన్ని అర్థం చేసుకోవటమే కాకుండా కొంతమంది విశేష వ్యక్తులతో వాళ్ళతో అనుసంధానం ఏర్పడుతుంది.

ఆ పరీక్షలో పాసైన వాళ్ళు మాత్రమే కనీసం 75 పేజీల ప్రాజెక్ట్ పార్ట్ వ్రాయాలి. మీకు నేర్పబడుతోన్న విద్య సమస్త గురువులకి సంబంధించిన విద్య. క్రీస్తు, మెహర్‌బాబా వీళ్ళను మీరు అర్థం చేసుకోవటమే కాకుండా, ఈ బ్రహ్మ యొక్క కల్పంలో వాళ్ళు ఎక్కడ ఎలా ఉపయోగపడుతున్నారో మీకు అర్థమవ్వాలి.

గురు చేతనత్వములో మాస్టర్స్ డిగ్రీ.

ప్రతీ గురువుకి గల రోగనివారణ సామర్థ్యం, ఋణానుబంధాలను వాళ్ళు ఎలా ఉపయోగించుకున్నారు అనే వాటి మీద మీకు పరిపూర్ణ అవగాహన ఉండాలి.

ఏకలవ్యుడులాంటి శిష్యులు కూడ ఉంటారు. గురువు యొక్క సశరీర సామీప్యము లేకుండా గురువుతో ఋణానుబంధం పెంచుకుని గురువు యొక్క మాటనే నమ్ము చేయగలిగే మొండిశిష్యులు కూడా ఉంటారు. ప్రకృతిలో అది కూడా పాజిబులిటీ ఉంది.

ఋణానుబంధాన్ని అర్థం చేసుకుంటే గురువులు దగ్గరకి వెళ్ళినపుడు

ఒకొక్కచోట రోగాలు తగ్గటం, ఒకొక్కచోట రోగాలు తగ్గకం పోవటం అర్థమవుతుంది.

వెంకయ్యస్వామి ఋణానుబంధంపై చెప్పిన అద్భుతమైన మాటలేమింటే ''లెక్కలు సరిపెట్టుకోవటం''. ప్రతీ సంబంధ బాంధవ్యంలోనూ ఈ ఋణానుబంధమే ఉంటుంది. ఋణానుబంధం అంటే ఏ బంధం అయినా మనం అప్పును మాత్రమే తీరుస్తున్నాం.

వెంకటేశ్వరస్వామి - ఋణాలు. ప్రకృతిలోది ప్రతీది అప్పే. మొత్తము సూర్యుడు నుంచి తీసుకున్న అప్పే. ఋణానుబంధాలు సవ్యంగా ఉపయోగించుకోకపోతే చికాకులు పెడతాయి.

గురువు ఉన్నప్పుడు పూజలు జరిగితే ఋణానుబంధం బాగా జరుగుతుంది. కాని గురువు ఉన్నప్పుడు ఎవడూ పూజలు చేయడు. గురువు వెళ్ళిపోయాకే చేస్తారు. గురువుకి పూజ అంటే శరీరానికి కాదు, ఆయన పని.

శరీరాలకు చేసే పూజల రాపిడికి కొంత గురువులు శరీరాలు వదిలేస్తూ ఉంటారు. వాళ్ళు శరీరం వదలటానికి అదొక్కటే కారణం కాదు, ఇంకా చాలా కారణాలుంటాయి. ఈ రెండు నెలల్లో గురువులు శరీరాలు ఎందుకు వదుల్తారు అనే కారణాలు కూడా మీకు తెలుస్తాయి.

ఇ.కె.గారు, సి.వి.వి.గారు, షిర్డీసాయి ఇప్పుడు ఉంటే బావుణ్ను! సత్యసాయి ఇప్పుడు ఉన్నాడుగా, ఏం ఉపయోగించుకుంటున్నారు? ఉపయోగించుకుంటాం అన్నవాళ్ళని 12 మందిని హిమాలయాల్లో కూర్చోపెట్టి వాళ్ళకి అక్షయపాత్ర ఇచ్చాడు. సత్యసాయితో వాళ్ళకి భౌతికంగా ఏమీ సంబంధం లేదు. ఋణానుబంధం పెరగటానికి గురువు భౌతికశరీరంతో అవసరం లేదు.

అర్థమయితే గురువులేని ప్లేస్ లేదు. ఆ శక్తితో ఋణానుబంధం పెంచుకోండి. ఎలా పెరుగుతుంది? గురువుల యొక్క పనికి తోటమాలులుగా ఉంటే. వాళ్ళకి పూజలు చేస్తే కాదు. మానవశరీరధారులందరూ తోటమాలులే.

గురువులు ఎక్కడ ఉన్నారో అక్కడ ప్రేమ, సంకల్పము, క్రియ, సేవ, ఈ మూడు నాటతారు. నీకు ఇచ్చిన సామర్థ్యాన్ని నువు ఉపయోగిస్తే కదా ఇంకా ఎక్కువ ఇవ్వటానికి. ప్రకృతిలో సకలదేవతా స్వరూపం అయిన చేతనత్వం ఉందని, అక్కడ నుండే అన్నీ వస్తున్నాయి అని అవగాహన లేదాయే! ఇంక ఆ శక్తిని ఎలా ఉపయోగించుకుంటారు?

**ఋచోఅక్షరే పరమేవ్యోమన్ యస్మిన్‌దేవా అధివిశ్వే నిషేదుః**
**యస్తన్నవేద కింఋచా కరిష్యతి య ఇతద్వి దుస్త స ఇమే సమాసతే**

ఈ పరమశూన్యములోంచి మీరు మొత్తము పొందవచ్చును. కాని అక్కడ అడగటానికి ఒక పద్ధతి ఉంది, ఒక మెథడ్ ఉంది. ఆ మెథడ్ తెలీదు, తెలిసినా చేయరు! ఎలా వస్తుంది? నేను షార్ట్‌కట్స్ చెప్పను. దాని కోసం ఇక్కడకి రాకండి. కాని అది పొందటానికి అందరు గురువులు ఒక రాచబాటను ఇచ్చి వెళ్ళారు. అది చెప్తానిక్కడ.

గురువుల దగ్గరకి వెళ్ళాం, మాకెందుకు రోగాలు తగ్గలేదు! మాకెందుకు యూనివర్సిటీలో గోల్డ్‌మెడల్ రాలేదని టీచర్ మీద పడతామా?

గురువు సర్వసమర్థుడే, అందులో డౌటేం లేదు. గురువు సర్వజ్ఞుడే అందులే డౌటేం లేదు, గురువు సర్వవ్యాపే, అందులో డౌటేం లేదు. తీవ్ర సంవేగానాం అసన్నః రాలేదంటే తీవ్రసంవేగం లేదు. లైటు వెలగలేదంటే తీవ్ర సంవేగం లేదు.

నన్ను చాలా మంది అడుగుతారు, "మీరు దేవుణ్ణి చూశారా?" ఇది వివేకానంద ఫోబియా. ఫోబియా మాత్రమే అది. మీకు నిజంగా వివేకానందలాంటి తీవ్రసంవేగం ఈ 2 నెలలు ఉంచుకోగలుగుతే అది వచ్చేస్తుందది. కష్టపడాలి మీరు. కష్టపడకుండా ఏ జ్ఞానము రాదు.

మొత్తం అంతా గురువు మీద పడేసి, మీకు దమ్ముంటే చెట్టు క్రింద కూర్చోండి. మీకు జ్ఞాన సముపార్జనలో తేడా రాదు. చేసి చూసి చెప్తున్నాను. నా జీవితంలో 40 రోజులు ఆ కాంటాక్ట్ లేదు. మంచినీళ్ళు కూడా దొరికేవి కాదు. 50 యేళ్ళ జీవితంలో 40 రోజులు దొరక్కపోతే ఏమి? మానవుడు తన బ్రతుకుతెరువు కొరకు ఏమీ చేయక్కర్లేదు!

అడుక్కుతినే వాడు వస్తే ఇవ్వాలని ఉంటే ఇవ్వు, లేకపోతే మాట్లాడకు. అలాగని వాళ్ళని నెత్తిమీద ఎక్కించుకోమని చెప్పట్లేదు. చదువుకుంటున్నప్పుడు స్కాలర్‌షిప్పులు అవీ ఇచ్చానుకాని, గుంటూరు వచ్చినప్పుడు నేను ఎవరికీ దానాలు చేయలేదు. వాళ్ళని శాపనార్థాలు పెట్టకు. నువ్వు ఏం ఇవ్వగలవ్?

చాలా జాగ్రత్తగా మాట్లాడండి. మనం మాట్లాడే ప్రతీ మాటా అనేక విపరీత పరిస్థితులు కల్పిస్తాయి. అంచేత మౌనం. ఆ మౌనం తప్ప మిగతావన్నీ ప్రాక్టీస్ చేస్తారు.

సూర్యోదయ, సూర్యాస్తయ మౌనం నుంచే అన్నీ వస్తాయి. మీరు ఏమి అనుకుంటే అది వస్తాయి. విక్రమార్కుడి సింహాసనం కథ తెలుసుకదా! సింహాసనం మీద ఉన్నప్పుడే ఆ దాతృత్వం.

మౌనం అంటే అది మీరు అనుకునే మౌనం కాదు. ఆ మౌనం గురించే మేడమ్ బ్లావెట్స్కీ ఒక అద్భుతమైన పుస్తకం వ్రాసింది, ద వాయిస్ ఆఫ్ సైలెన్స్. మౌన వ్యాఖ్యా ప్రకటిత పరబ్రహ్మతత్వం. గురువుల గురుతత్వాన్ని అర్థం చేసుకోవాలి అంటే మౌనం.

నేను అనే పదం మీరు మర్చిపోవాలి. నేను అనేది మీరు మర్చిపోవాలి అనుకుంటే మర్చిపోలేరు. దృష్టికోణాన్ని షిఫ్ట్ చేసుకోవాలి. గురువు యొక్క సామీప్యతకంటే దగ్గరయిన వస్తువు ఇంకోకటి లేదు. ఆ మహాశూన్యంలోంచే కదా నేను అనే పదం వస్తోంది. దాన్ని వదులుకోవటం అంటే అది ఒక టెక్నిక్ అంతే. అక్కడ మీరేం చేయక్కర్లే.

గురువుల యొక్క అనుగ్రహము. మళ్ళీ నేను ఇంత స్పష్టంగా చర్చిస్తాను అని అనుకోను. 24 గంటలు మీరు సాధన చేయాలి. గురుదేవులు అయితే రోజుకి 125 గంటలు చేసేవారు.

మౌనము. కంప్లీట్ సైలెన్స్. ఆ మౌనము. ఆ మౌనములోఉండి పనులు చేయగలగాలి. మౌనములో ఉండి మహాభారత యుద్ధమే చేయవచ్చు. ఆ మౌనంగా ఉండటం చాలా సింపుల్ ట్రిక్ అంతే.

మౌనంగా ఉంటే మరి పనులో? గుండెను కొట్టుకోమని మీరెప్పుడైనా అడిగారా? కనురెప్పలు, ఎముకలలోని సప్తధాతువులు వీటిలో మీ ప్రమేయం ఎంత? శరీరంలో రకరకాల రోగకీటాణువులు అక్రమణ చేస్తూవుంటాయి. వాటినుండి శరీరాన్ని రక్షించటంలో మీ పాత్ర ఎంత? ఇవన్నీ చేసేదెవరు? ఇన్ని చేయగలిగిన గురువు మీకు రెండు ముద్దలు తిండి పెట్టలేడా? ఆయన్ని సమీపిస్తే కదా ఏదైనా చేయగలడు.

వీటి గురించి మనం ఎన్ని కబుర్లు చెప్పుకున్నా చివరికి ఆ మౌనం.

స్పీచ్ ఈజ్ సిల్వర్. మౌనం బంగారం. అందుకే బ్రహ్మవిద్యని సువర్ణవిద్య అని కూడా అంటారు.

ॐ

డాలర్‌కి 42 రూపాయిలు కాదు,
రూపాయికే 42 డాలర్లు ఇచ్చే పరిస్థితులు తీసుకువస్తాం
అనగలిగే దమ్ము ఉన్న యువత ఉంటే ఈ సవాల్‌ని స్వీకరించండి!

భారతదేశాన్ని జగద్గురుపీఠంపై నిలబెట్టటంలో భాగంగా సుసంపన్న అజేయ భారతాన్ని నిర్మించటానికి మాస్టారు డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు చేసిన ఒక అపూర్వ ప్రయత్న ఫలితమే

## ఐశ్వర్యము యొక్క మానసికస్థితి
## The Psychology of Richness

**అతి త్వరలో మీ ముందుకు వస్తోంది!**

భారతదేశం ఇలా అడుక్కు తింటానికి కారణం ఏమిటీ అంటే
Its youth.
మాకు బాధ్యత వద్దూ అని ఏడ్చే వాళ్ళే అందరూ.
మాకు గవర్నమెంట్ జాబ్ కావాలి. ప్రైవేట్ కంపెనీలో జాబ్ వద్దు!
ఎందుకు?
ప్రైవేట్ కంపెనీ అయితే చావగొట్టి చెవులు మూస్తారు.

దేశకాల పరిస్థితుల్ని అవగాహన చేసుకుంటే మీ కాళ్ళ మీద మీరు
నిలబడటం తప్ప ఇంకో గతి మీకు లేదిప్పుడు.
చచ్చినట్లు మీరు చేయాల్సిందదే. ఆ చేసేదేదో ఆనందంగా చేయండి.
ఇంకో గతి లేదు మీకు.
You have to stand on your own legs.

డా॥ ఎమ్. శ్రీరామకృష్ణ

Printed by RUTHUMBHARA PUBLICATIONS TRUST INTERNATIONAL, Vijayawada, Published by VIBGYOR VEDIC TRUST INTERNATIONAL, Venugopal Nagar, Guntur - 4.